నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 28 ఫిబ్రవరి 2023

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట

మృత్యురాలి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ చేశామని మండల ప్రదాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ లు అన్నారు. సోమవారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో గ్రామానికి చిక్కుడు సాయవ్వ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీని వాస్ రెడ్డి ఆదేశానుసారం వారి కుటుంబాన్ని పరా మర్శించి 50 కేజీల బియ్యాన్ని పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల్ నాయకులు బరెంకల స్వామి,బొంబాయి వెంకట్, చిక్కుడు భాస్కర్,చిక్కుడు స్వామి,గ్రామ కాంగ్రెస్ నాయకులు మాష్టి యాదయ్య,ఈడిగ కనకయ్య, చిక్కుడు దుర్గయ్య,చిక్కుడు శ్రీను,చిక్కుడు నాం పల్లి తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత ఆడపిల్లలకు అన్యాయం చేయొద్దు



నవతెలంగాణ-అక్కన్నపేట

గుడాటిపల్లి భూ నిర్వాసితులపై స్థానిక ఎమ్మెల్యే కక్ష సాధింపులు మానుకొని, వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అయిలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్వాసితుల శిబిరం వద్దకు వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ నిర్వాసితులు సమస్యలను పరిష్కారించాలని ఎమ్మెల్యే దగ్గరకు వెళితే వారిని కలువకుండా అరెస్టు చేయడం అన్యాయన్నారు. సిద్దిపేట ప్రాంతంలో 5 సంవత్సరాలలో మూడు ప్రాజెక్టులు పూర్తి చేస్తే హుస్నాబాద్ ప్రాంతంలో మాత్రం 9 ఏండ్లు గడిచిన గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. వెంటనే పెళ్లయిన ఆడపిల్లలకు పరిహారం చెల్లించి ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బడుగు రమేశ్, జిల్లా యుత్ ప్రధాన కార్యదర్శి గట్టు సాయి, నిర్వాసితులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





రేపటి ధర్నాను జయప్రదం చేయాలి

నవ తెలంగాణ-మెదక్ టౌన్

మార్చి 1న ఇందిరాపార్క్ దగ్గర జరిగే గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం భిక్షాటన నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ రాష్ట్ర నాయకులు గత 16 రోజులుగా పాదయాత్ర నిర్వహిస్తున్నారు. పాదయాత్రకు సంఘీభావంగా మెదక్ జిల్లా కేంద్రంలో గ్రామ పంచాయతీల కార్మికుల మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాల సేకరించారు ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు రాలేదన్నారు గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ రాష్ట్ర నాయకత్వం ఈ నెల 12వ తేదీన పాలకుర్తి నుంచి పాదయాత్ర ప్రారంభమై 28వ తేదీన ఇందిరా పార్కు వద్ద ముగుస్తుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. 28వ తేదీన ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నా ను గ్రామపంచాయతీ కార్మికులందరూ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మండల నాయకులు పద్మారావు, పోచయ్య సిద్దిరాములు, బాలరాజు, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవ తెలంగాణ హవేలీ ఘనాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా గత 16 రోజులుగా పాదయాత్ర నిర్వహిస్తున్నారు. పాదయాత్రకు సంఘీభావంగా సోమవారం హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీల కార్మికుల మండల కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో మండల గ్రామ పంచాయతీ మండల నాయకులు ప్రవీణ్, సత్తయ్య, మరియమ్మరాజు ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌గా సంపత్ కుమార్



నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట మున్సిపల్ కమిషనర్‌గా నిర్మల్ మున్సి పాలిటీలో పని చేస్తున్న కమిషనర్ సంపత్ కుమార్ బదిలీపై రానున్నారు. డిప్యూటేషన్‌పై సిద్దిపేట మునిసి పాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డిని అతని మాతృ శాఖ రెవెన్యూ శాఖకు పంపిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



నవతెలంగాణ-మర్కుక్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నేతృత్వంలో పని చేస్తుందని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు అప్పాల ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం వర్ధరాజ్‌పూర్ గ్రామానికి చెందిన కల్యాణలక్ష్మి చెక్కులను మర్కుక్ తహసీల్దారు బాగ్యరేఖతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. లబ్ధిదారులు విజయలక్ష్మి, మల్లమ్మ, జానకమ్మ, తదితరులున్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నవ తెలంగాణ మిరు దొడ్డి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని అర్హులకు అందించడం జరుగుతుందని తహసీల్దార్ ఉదయశ్రీ అన్నారు. సోమవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో ఆమె మాట్లాడుతూ మిరుదొడ్డి మండల కేంద్రంలో ఉన్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు చేతుల మీదుగా పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు కుమార్ తదితరులు ఉన్నారు.

సీఐటీయూతోనే కార్మికులకు న్యాయం

- మెరుగైన వేతన ఒప్పందం, ఉద్యోగ భద్రత కోసం సీఐటీయూను గెలిపించండి
- రాక్‌వూల్ ఎన్నికల గేట్ మీటింగ్‌లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మల్లికార్జున్
- సీఐటీయూలో చేరిన నాయకులు, కార్మికులు



నవతెలంగాణ-జహీరాబాద్, కోహీర్

రాక్‌వూల్ కంపెనీలో కార్మికులకు న్యాయం, మెరుగైన వేతన ఒప్పందం, ఉద్యోగ భద్రత కోసం మార్చ్ 1న జరిగే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ పిలుపునిచ్చారు. సోమవారం రాక్‌వూల్ ఎన్నికల సీఐటీయూ గెట్ మీటింగ్ జరిగింది. హెచ్ఎంఎస్ నాయకులు, కార్మికులు సీఐటీయూలో చేరారు ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికుల ఐక్యత, హక్కుల సాధన కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతోందన్నారు. రాక్‌వూల్ ఎన్నికల్లో సీఐటీయూను గెలిపిస్తే మంచి అగ్రిమెంట్, అన్ని రకాల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, ఉద్యోగ భద్రత కోసం పని చేస్తుందన్నారు. కార్మికులు చుక్క గుర్తుపై ఓటేసి సీఐటీయూను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో, జిల్లాలో మెరుగైన వేతన ఒప్పందం చేసిన ఘనత సీఐటీయూకే దక్కుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల యజమానులకు అనుకూలంగా ఎన్నో చట్టాలను తీసుకొచ్చి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న విషయాన్ని గ్రహించాలన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేశం, రాక్‌వూల్ పరిశ్రమ నాయకులు నర్సింహారెడ్డి, శివరామరావు, పి.నరసింహారెడ్డి, కే.నరసింహారెడ్డి, మహిపాల్, బి.రామచందర్, నరసయ్య పాల్గొన్నారు.

ఖదీర్‌ఖాన్ మృతి బాధాకరం

- ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దు
- జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహజాదీ బేగం

నవతెలంగాణ-మెదక్ రూరల్



ఖదీర్ ఖాన్ మృతి బాధాకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దని జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షాహజాదీ బేగం అన్నారు. మెదక్ పట్టణంలో పోలీస్‌ల లాఠీ దెబ్బలకు గాయాలై మృతి చెందిన ఖదీర్‌ఖాన్ కుటుంబాన్ని ఆమె సోమవారం పరామర్శించారు. ఖదీర్‌ఖాన్ మృతి ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ పర్యటనలో ఉండడం వల్ల రాలేకపోయినట్లు చెప్పారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.50 లక్షలు, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని కోరారు. వీటికి సంబంధించి అరగంటలో క్లారిటీ ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు. ఘటన విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీలు అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పారన్నారు. ఖదీర్‌ఖాన్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు కమిటీని రాష్ట్ర డీజీపీ ఏర్పాటు చేశారని, ఈ ఘటన పై పూర్తి స్థాయిలో కమిటీ విచారణ చేస్తుందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ కమిషన్ నిలబడుతుందన్నారు. మోడీ పాలనలో కాశ్మీర్ ప్రశాంతంగా ఉందని, రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. ఆమె వెంట జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, డీఎస్పీ సైదులు, మైనార్టీ నేతలు తదితరులు ఉన్నారు.

మల్లన్న కల్యాణానికి సోలిపేట



నవ తెలంగాణ -దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో గత మూడు రోజులుగా మల్లన్న జాతర జరుగుతున్న విషయం మనందరికీ తెలిసిందే సోమవారం దుబ్బాక దివంగత సోలిపేట రామలింగారెడ్డి భార్య సోలిపేట సుజాత రామలింగారెడ్డి కళ్యాణానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద గొల్ల కులస్థునికి శాలువతో సన్మానం చేశారు. సర్పంచి ముఖ్యంగారి యాదగిరి, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీముద్దీన్, మండల పార్టీ అధ్యక్షులు రుణం శ్రీనివాస్ గౌడ్, ఖలీల్, స్వామి, నాగరాజ్, ఆనంద్ పాల్గొన్నారు.

హత్య చేసి.. కొండపోచమ్మ సాగర్‌లో పడేసి..



నవతెలంగాణ ములుగు

కాళ్లకు, మెడకు బ్రేక్ వైర్ బిగించి.. ఆ వైర్‌ను రాయిని కట్టి వ్యక్తిని కుండపోచమ్మ సాగర్లో పడేసిన ఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం ఉదయం 10 గంటలకు మృతదేహం నీటిలో తేలియాడిగా సమాచారం అందుకున్న ఏసీపీ రమేష్, ఎస్ఐ రంగకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని బయటకు తీశారు. మృతదేహం కుడి చేయికి గల టాటూ ఆధారంగా సోషల్ మీడియాలో వివరాలు తెలుసుకున్నారు సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన చాకలి మధు(25)గా గుర్తించారు. చాకలి మధు ఐదు రోజుల క్రితం కోదాడకు వెళ్తానని బయలుదేరాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు ఆందోళన చెందారు. మృతుడి కాలుకు, మెడకు బ్రేక్ వైర్ కట్టి కొండపోచమ్మ సాగర్‌లో పడవేశారు. మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ప్రీతి మృతికి కారకుడైన మహమ్మద్ సైఫ్‌ను ఉరితీయాలి

గిరిజన సంఘాల నాయకులు రాస్తారోకో

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్



పీజీ వైద్య వృత్తి విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతికి కారకుడైన మహమ్మద్ సైఫ్‌ను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘాల నాయకులు సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో, సైఫ్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రియాంకరెడ్డిని, దిశను చంపితే ఎన్కౌంటర్ చేసిన ప్రభుత్వం గిరిజన ఆడపిల్ల ప్రీతి మృతి చెందితే ఆ తుపాకులు ఆ బుల్లెట్లు పని చేయట్లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే కేంసి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ హెచ్ ఓడీ, సైఫ్‌తో కుమ్మక్కై ఒక గిరిజన ఆడబిడ్డను చంపారన్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. ప్రీతిదీ వందశాత హత్య అన్నారు. ప్రభుత్వం వెంటనే వారి కుటుంబానికి రూ.ఐదు కోట్ల ఎక్స్ గ్రేసియా, కుటుంబంలో ఒకరికి గ్రూప్ వన్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుగులోతు రాజు నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్, లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాలోతు సత్యం నాయక్, లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు భూక్య కృష్ణ నాయక్, గిరిజన హుస్నాబాద్ మాజీ కౌన్సిలర్ భూక్యాలక్ష్మణ్ నాయక్..అభివృద్ధి సంగం రాష్ట్ర అధ్యక్షులు భూక్య వీరన్న నాయక్... లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య మోతిలాల్ నాయక్.. లంబాడి హక్కుల పోరాట సమితి నియోజకవర్గ ఇన్చార్జి మాలోతు మోహన్ నాయక్, బంజారాల ఆటో యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మూరావత్ శ్రీను నాయక్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బానోతు రమేష్ నాయక్, బల్లు నాయక్ తండా ఉపసర్పంచ్ లౌడియా జవహర్, గిరిజన నేత భూక్యా జవహర్లాల్ నాయక్ యువతి యువకులు పాల్గొన్నారు.

అలయన్స్ కు అవార్డుల పంట



నవ తెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ , దక్షిణ భారతదేశ కన్వెన్షన్ వైజాగ్ లో 22 - 26 వరకు జరగగా సిద్దిపేట జిల్లాకు 7 అవార్డులతో పాటు, సిద్దిపేట జిల్లా నూతన గవర్నర్ గా సోమ వనజ ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని అలయన్స్ సౌత్ మల్టిపుల్ కోఆర్డినేటర్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ బి ఆత్మరాములు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సౌత్ మల్టిపుల్ బెస్ట్ జాయింట్ ట్రెజరర్ అవార్డు, స్పెషల్ అప్రిసియేషన్ అవార్డు తనకు లభించినట్లు తెలిపారు. జిల్లా థర్డ్ ఉత్తమ గవర్నర్ గా రాజేశ్వర్ రెడ్డికి, 100 శాతం జిల్లా గవర్నర్ గా రాజమల్లయ్య గౌడ్‌కి, వైస్ గవర్నర్ గా సోమ వనజకి , అలాగే బ్యానర్ ప్రజెంటేషన్ లో రెండో స్థానంలో, కన్వెన్షన్ లో ఉత్తమ డ్రెస్సింగ్‌గా సోమ వనజని అవార్డులు రావడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లా గవర్నర్‌గా సోమవనజని ప్రమాణ స్వీకారం చేశారన్నారు.

అమ్మాయిలకు రక్షణ కల్పించాలి

- బస్టాండు, గర్ల్స్ హబ్ వద్ద ప్రత్యేక షీ టీమ్స్ బృందాలు ఏర్పాటు చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవ తెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని బస్టాండ్, గర్ల్స్ హబ్ వద్ద ప్రత్యేక షీ టీం బృందాలను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో సుమారు పదివేల మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో, స్కూళ్లలో ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయలేదన్నారు. బస్టాండ్, గర్ల్స్ హబ్ వద్ద ఉదయం సాయంత్రం సమయంలో పోకిరీలు అమ్మాయిలను వేధింపులకు పాల్పడడం , బైక్ రైడింగ్ చేస్తున్నారని తెలిపారు ఈ విషయాన్ని పలుమార్లు పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు. ప్రత్యేక షీటీం బృందాలను ఏర్పాటు చేసి అమ్మాయిలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ర్యాగింగ్ పట్ల అవగాహన కల్పించాలన్నారు అమ్మాయిలను వేధిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి



నవతెలంగాణ-మెదక్ రూరల్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఉందని అదనపు కలెక్టర్ రమేష్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 105 వినతులు స్వీకరించారు. ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి 15 వినతులు రాగా, భూ సమస్యలకు సంబంధించి 62 వినతులు, మిగతా 28 వినతులు వివిధ శాఖలకు సంబంధించినవి ఉన్నాయి. అట్టి వినతులను ఆయా శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యానికి తావివ్వకుండా వినతులను పరిశీలించి తమ పరిధిలో పరిష్కరించగలిగినవి వెంటనే పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు విజయ శేఖర్ రెడ్డి, కమలాకర్, రజాక్, రాధాకిషన్, నాగరాజ్, విజయలక్ష్మి, ఆశాకుమార్, కలెక్టర్ ఏ.ఓ. యూనుస్, తదితర అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవ తెలంగాణ - సిద్దిపేట



మెడికల్ విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ పీజీ వైద్య విద్యార్థిని ధారావత్ ప్రీతిని సీనియర్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందన్నారు. దాదాపు ఐదు రోజుల పాటు చికిత్స పొందుతూ మరణించడం బాధాకరమని అన్నారు. సీనియర్ వేదిస్తున్నాడని ప్రీతి ఎన్నిసార్లు హెచ్ ఓ డి, ప్రిన్సిపల్ కి కంప్లైంట్ చేసినా కూడా పట్టించుకోని పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి యాజమాన్యాన్ని సస్పెండ్ చేయాలని కోరారు. ఎంతోమంది విద్యార్థినులు బేధింపులకు గురవుతూ, ఆత్మహత్యలు జరుగుతున్న ప్రభుత్వాలు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రీతి కుటుంబానికి 50 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రీతి ఆత్మహత్యకు కారణమైన వ్యక్తిపై విచారణ జరిపించాలని కోరారు. లేని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలు కర్రోల్ల నవీన్, నాయకులు చందు, రోహిత్, కనకరాజ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.


జర్నలిస్టులకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



నవ తెలంగాణ-సంగారెడ్డి

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం ఆర్డీవో మెంచు నగేష్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ 8 ఏళ్లుగా జర్నలిస్టులు ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించిన ప్రభుత్వం సంగారెడ్డిలో మాత్రం ఇవ్వకుండా జాప్యం చేస్తోందని తెలిపారు. యూనియన్ జిల్లా కార్యదర్శి సురేందర్, సంగారెడ్డి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎన్.రాజుగౌడ్, సిహెచ్ రాజు, నాయకులు పాండు, శరత్, ఎండీ షౌకత్, యాదగిరి, బాల్రాజ్, లక్ష్మణ్, అశోక్ రెడ్డి, పూర్ణ చందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ -గజ్వేల్

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఏడవ వార్డ్ కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వార్డు ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించుకొని కంటి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో ఎంతో ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. ఇంటింటికి తిరుగుతూ కంటి సమస్యలు ఉంటే వెంటనే శిబిరానికి వెళ్లాలని ఆయన సూచించారు. వైద్యులు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని ఆయన చెప్పారు. కంటి ఆపరేషన్లు పరీక్షలు చేయించు కోవాలంటే లక్షల రూపాయలు అవుతాయని ముఖ్య మంత్రి కేసీఆర్ ఆలోచనతోనే పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు చేయిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు.

2023లో బీఆర్ఎస్‌దే అధికారం

- మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

2023లో జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం గజ్వేల్ మండలం చిన్న ఆరెపల్లి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల దరికి చేరి ప్రభుత్వం ప్రజల ఆదరణ పొందుతుందని ఆయన చెప్పారు. పార్టీ కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు దరికి తీసుకపోయి ప్రచారం నిర్వహించాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మరో 20 సంవత్సరాలపాటు తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ కృష్ణారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, దివ్య దయాకర్ రెడ్డి. పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-తొగుట


విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లింగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముక్క రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపేట ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని 9వ తరగతి విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు జి.మధు మాట్లాడుతూ క్రియేటివ్ టీచర్స్ సేవలను అభినందించారు. క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు లింగ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ముక్క రమేష్ తో కలిసి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోని నూతన ఆవిష్కరణలు రూపొందించాలని, చదువుకు పేదరికం అడ్డురాదన్నారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి సాహి తీ చైతన్య, ద్వితీయ బహుమతి హరీష్, తృతీయ బహుమతి నితిన్ లు సాధించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు నారాయణ,శ్రీనివాస్,నర్సింహారా వు,మహేశ్,సంపత్ కుమార్,చారి తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్షతపై కఠిన చట్టాలు తీసుకురావాలి



నవ తెలంగాణ- గజ్వేల్

కాకతీయ మెడికల్ కళాశాలను-కాళోజీ హెల్త్ యూనివర్సిటీని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రక్షాళన చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మైసరాములు డిమాం డ్ చేశారు. సోమవారం గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ ఉన్నత విద్యా రంగంలో అట్టడుగు వర్గాల విద్యార్థులు ప్రవేశం చడాన్ని కుల ఉన్మాదులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. సామాజిక స్పృహ లేని కొన్ని ఉన్నత విద్యా సంస్థలు కుల వివక్షత కేంద్రాలుగా మారిపోతున్నట్లు ఆయన అన్నారు. ర్యాగింగ్‌కు, జూనియర్ సీనియర్ ల మధ్య వ్యత్యాసాలకు కులం రంగు పులుమి వేధించడం ఉన్నత విద్యా సంస్థలు, పాలన అధికారాలు పాటిస్తున్న అనాగరిక విలువలకు పరాకాష్టంగా మారిందన్నారు. నేరస్తులను కఠినంగా శిక్షించాలన్నారు ఈ నేర సంస్కృతిని పెంచి పోషించిన కాకతీయ మెడికల్ కళాశాల పాలన అధికారులను, సరైన పర్యవేక్షణ చేయకుండా ఏసీ గదుల్లో కూర్చొని మెడికల్ కళాశాలల నిర్వహణ లో నిర్లక్ష్యం చేసిన కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అధికారాలను తక్షణమే సస్పెండ్ చేయాలన్నారు.



కేతకినీ దర్శించిన హర్యానా రాష్ట్ర అడ్వకేట్ జనరల్



నవతెలంగాణ-ఝరాసంగం

జిల్లాలోనే అతి పురాతనమైన శైవ క్షేత్రాల్లో ఒక్కటైనా శ్రీ కేతకి సంగమేశ్వర దేవాలయం దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందింది. సోమవారం హర్యానా రాష్ట్ర అదనపు అడ్వకేట్ జనరల్, సుప్రీంకోర్టు న్యాయవాది శెట్టి ఉదయ్ కుమార్ సాగర్ కేతకి ఆలయాన్ని సందర్శించారు. ముందుగా ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి గర్భగుడిలోని శివలింగానికి అభిషేకం కుంకుమార్చన వంటి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకా కుండా ఆలయానికి రెండు గోవులను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అధికారులు శాలువా, పూలమాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో హై కోర్ట్ న్యాయ వాది అభయ్ కుమార్ సాగర్,జహీరాబాద్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ సాగర్,నాగు సాగర్,రవి సాగర్, సీనియర్ జర్నలిస్ట్ శివ, నాయకులు గొల్ల భాస్కర్,మాజీ సర్పంచ్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 10 గొర్రెలు మృత్యువాత



నవతెలంగాణ-గుమ్మడిదల

వీధి కుక్కల దాడిలో ఆరు గొర్రెలు, నాలుగు గొర్రె పిల్లలు మృత్యువాత పడిన ఘటన మండలంలోని కానుకుంటలో జరిగింది. బాధిత కాపరి తెలిపిన వివరాల ప్రకారం.. కానుకుంటకు చెందిన పెద్దోల ఆగమల్లయ్య అనే పేద కుటుంబానికి చెందిన వ్యక్తి గొర్రెలపై వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో 6 గొర్రెలు, 4 గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి. జీవనోపాధి కోల్పోయానని.. తనను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు వాపోతున్నాడు. పశువైద్యాధికారి అరుణ గ్రామాన్ని సందర్శించి 10 గొర్రెలు మృత్యువాత పడినట్టు నిర్ధారించారు. గ్రామంలో వందల సంఖ్యలో వీధి కుక్కలు ఉన్నాయని.. పాలకవర్గం వెంటనే తగు చర్యలు తీసుకోవాని గ్రామస్తులు కోరుతున్నారు. జెడ్పీటీసీ కుమార్ గౌడ్, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నక్క వెంకటేశంతో పాటు గ్రామ ప్రముఖులు బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో ఈ విషయాన్ని తెలిపి తగు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని హామీనిచ్చారు.



సేవాలాల్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని తాండాలో సేవాలాల్ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సొంత నిధులు సుమారు రూ.15 లక్షలతో నూతన ఆలయాన్ని నిర్మించుట కోసం సోమవారం భూమి పూజ కార్యక్రమాన్ని సర్పంచ్ బానోవత్ అంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని గిరిజన తాండాలల్లో సేవాలాల్ దేవాల యాలు నిర్మించామని.. నల్లవల్లి ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ప్రోత్సాహంతో మిగిలిపోయిన కొత్తపల్లి గిరిజన తాండాల్లో నూతన దేవాలయానీ నిర్మించుటకు భూమిపూజ చేస్తావన్నారు. ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి శఖర్ మెట్ల సహకార ఆంజనేయస్వామి ఫౌండేషన్ చైర్మెన్ ప్రధాన అర్చకులు ఆంజనేయ శర్మ, గ్రామ పాలకవర్గం సభ్యులు, గిరిజన మహిళలు, యువకులు, బీఆర్ఎస్‌మండలాధ్యక్షుడు మొహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



ఫేయిర్ వెల్ డే వేడుకల్లో పాల్గొన్న జగ్గారెడ్డి

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో సోమవారం జరిగిన ఫెయిర్ వెల్ డే వేడుకకు జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి ఆటాపాటలలో పాల్గొని ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లిదండ్రులు ఆశించినట్టు ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. మీరు ఆశించిన రంగంలో సక్సెస్ కావాలని కోరుకుంటున్న అంటూ తన మనసులోని మాటలను వివరిస్తూ, విద్యార్థులతో ఆహ్లాదకరంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఆత్మరక్షణకు కరాటే దోహదం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

విద్యార్థుల ఆత్మరక్షణకు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని.. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్ అన్నారు. కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బ్లాక్ బెల్ట్‌ను సోమవారం ప్రదానం చేశారు. గత ఐదు నెల లుగా పాఠశాలల్లో మాస్టర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. అయితే గత వారం రోజులుగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులలో నైపుణ్యం, ప్రతిభ మెరుగుపరచడానికి ప్రత్యేకంగా కరాటే క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కరాటే పోటీలు ద్వారా విద్యార్థులకు మానసిక దృఢ త్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మ రక్షణకు ఉపయోగ పడుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగమణి మాట్లాడుతూ.. తమ పాఠశాలలో కరాటే, వాలీబాల్ క్రీడలతో పాటు సంగీతం తదితరులపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. వైస్ ప్రిన్సిపాల్ నాగమణి.. మాస్టర్ సంతోష్ కుమార్‌లు విజేతలకు బహుమతులు అందజేశారు.

మొగుడంపల్లి మండల కోఆప్షన్ సభ్యుడిగా హర్షత్ పటేల్



నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండల మార్గే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్షద్ పటేల్ జమ కోఆప్షన్ సభ్యుడిగాఏ కగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మండల అభివృద్ధి అధికారికి ఒకే నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైన ట్లు ప్రకటించారు. గతంలో కో ఆప్షన్ సభ్యునిగా ఉన్న అసత్కాంత్ గ్రామానికి చెందిన తాజోద్దీన్ మృతి చెందడంతో కోఆప్షన్ సభ్యుని ఎన్నిక జరిగింది. ఎన్నిక అనంతరం మొగుడంపల్లి ఎంపీపీ ప్రియాంక గుండారెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు నర్సింలు రాజు పాల్గొన్నారు. మొగుడంపల్లి మండల కేంద్రం నుండి మార్కెట్ గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని వినాయకనగర్ కాలనీలో నివాసం ఉంటున్న ప్రసాద్ పుట్టినప్పటినుండే కిడ్నీ సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. అయితే ఈ మధ్య కాలంలో నొప్పి భరించలేక ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. కాగా ఆసుపత్రి ఖర్చులకుకి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు సోమవారం ప్రసాద్ తండ్రి చంద్రరావుకి రూ.5000 ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు టీ. రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి,ఫౌండేషన్ సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, బాబు,తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు పొందిన వారికి పొజిషన్ చూపించాలి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల సర్వేనెంబర్ 381లో పట్టాలు పొందిన వారికి పొజిషన్ చూపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఏవోకి పట్టాదారులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. 1999లో అప్పటి ప్రభుత్వం సుల్తాన్పూర్ గ్రామంలోని ఇల్లు లేని పేదలందరికీ 100 గజాల చొప్పున సర్వేనెంబర్ 381లో పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అప్పుడున్న పరిస్థితుల్లో వారికి పొజిషన్ చూపెట్టలేదని.. అప్పుడు వాళ్ళ కట్టుకోవడానికి కూడా అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం వారు ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన భూమిల్లో ఇల్లు కట్టుకోవడం కోసం గత రెండేండ్లుగా ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు. చివరకు ఒక ఆరు నెలలుగా అక్కడ గుడిసెలు వేసి నివాసం ఉంటున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారికి పక్కాగా పొజిషన్ చూయించాలన్నారు. పార్టీ పటాన్చెరువు ఏరియా కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి, నాగేశ్వరరావు, మంగలి యాదయ్య, నాయకోటి యాదయ్య, కిష్టయ్య, శామయ్య తదితరులు పాల్గొన్నారు.

కేఎస్ఆర్ మైన్స్ అనుమతులు రద్దు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

వ్యవసాయ పొలాలకు పక్కనే క్వారీల కోసం కేఎస్ఆర్ మైన్స్‌కు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని లకడారం గ్రామ రైతులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం గ్రీవెన్స్ సెల్‌లో ఆర్డీవో నగేష్‌కి వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. పటాన్‌రు మండలం లకడారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 744లో సుమారు 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువు కింద సుమారు 1000 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నది. ఈ భూమిని సాగు చేసుకుంటూ 600 రైతు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. అయితే చెరువు కట్టకు అతి సమీపంలో సర్వే నంబర్ 747లో కేఎస్ఆర్ మైన్స్‌కు అనుమతులు ఇచ్చారు. క్రషర్ క్వారీ ఏర్పాటుతో చెరువు కట్ట పూర్తిగా ధ్వంసం అవుతున్నదని రైతులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ, గనులు భూగర్భ శాఖకు, పటాన్చెరు తాసిల్దార్‌కు పలుమార్లు కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదులు చేశామని రైతులు తెలిపారు. తహసీల్దార్ స్పందించి ఆర్ఐతో సర్వే నిర్వహించారని.. ప్రమాదం ఉందని ఆర్ఐ, తాసిల్దార్ చెప్పగా పనులు నిలిపివేస్తున్నామని చెప్పారన్నారు. కానీ యథావిధిగా కేఎస్ఆర్ మైన్స్ పనులు ప్రారంభించారన్నారు. తిరిగి తాసిల్దార్‌కు పనుల గురించి అడిగితే అది తమ పరిధిలో లేదని చెబుతున్నారన్నారు. మైనింగ్ డిపార్మెంట్ వారిదని వాళ్లను కలవాలని చెప్తున్నారున్నారు. క్రషర్ వల్ల మా బతుకులు ఆగమైతాయని రైతులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కలుగజేసుకొని కెఎస్ఆర్ మైన్స్ క్వారీ క్రషర్ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రైతులు చంద్రశేఖర్ గౌడ్, బిఎస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, వీరేశం, ప్రభువు, సుధాకర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహులు గౌడ్, పెద్ద ఎత్తున మహిళలు గ్రామ రైతులు పాల్గొన్నారు.



ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎల్‌హెచ్‌పీఎస్(లంబాడి హక్కుల పోరాట సమితి) ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలు, పోలీస్ వ్యవస్థ నిదురపోయాయని ఎద్దేవా చేశారు. అగ్రవర్ణాలకు అన్యాయం జరిగినప్పుడు వెంటనే స్పందించి ఎన్‌కౌంటర్‌లు చేసినప్పుడు.. నేడు ఒక గిరిజన అమ్మాయికి అన్యాయం జరిగినప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిందితులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ కాపాడుతున్నారని ఆరోపించారు. ర్యాగింగ్‌లు జరగకుండా కాలేజీల్లో షీ టీం లు పెట్టినట్టు ప్రభుత్వం గొప్పలు చెబుతున్నప్పటికీ.. వరంగల్‌లో ప్రీతి, నర్సాపేటలో సాత్వికలు ఎందుకు ర్యాగింగ్ బారిన పడ్డారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ర్యాగింగ్ నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని, సైఫ్‌ను కఠినంగా శిక్షించి.. ఓఎస్‌డి ప్రిన్సిపాల్ పై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాన్నారు. ప్రీతి కుటుంబానికి ఐదు కోట్ల నష్ట పరిహారం, కుటుంబంలో ఒకరికి గ్రూపుస్థాయి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఎల్‌పిహెచ్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రమవత్ సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి అభి పవర్ ఎల్ ఎస్ఓ జి ల్లా అధ్యక్షులు నాగేష్ నాయక్, జిల్లా నాయకులు ప్రేమ్ సిం గ్, నగేష్, శ్రావణ్, చిన్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దుర్గప్రసాద్, బీసీనాయకుడు బాషా తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి





నవతెలంగాణ-సంగారెడ్డి, జహీరాబాద్

ఆత్మహత్య చేసుకున్న ప్రీతి, రక్షిత కుటుంబాలను ఆదుకోవాలని.. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ర్యాగింగ్ నిరోధక చట్టాలు పగడ్బందీ అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కళాశాల నుంచి బస్టాండ్ వరకు ప్ల కార్డులతో ర్యాలీగా వచ్చి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ప్రీతి కుటుంబానికి న్యాయం చేసి, జమున కళాశాలలో ర్యాగింగ్ వలన మరణించిన రక్షిత మరణంపై విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జహీరాబాద్‌లోని డాక్టర్ స్రవంతి కాలేజ్ వద్ద నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, జహీరాబాద్ డివిజన్ కార్యదర్శి రాజేశ్‌లు వేర్వేరుగా మాట్లాడారు. కెఎంసి విద్యార్థిని ప్రీతీ మరణం భాధకారమని.. ఆమె మృతికి ఎస్ఎఫ్ఐ జల్లా కమిటీ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే నర్సంపేట జమున ఇంజ నీరింగ్ కళాశాలలో కూడా ఫోటో మార్ఫి ంగ్ చేసి బ్లాక్ మెయిల్ చేసిన ఘటనలో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన రక్షీత మరణం కూడా అత్యంత దారుణమైన ఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు ర్యాగింగ్, వేధింపులు ఘటనలు పెరి గి పోతున్నాయన్నారు. కఠిన చర్యలు తీసుకోక పోవడం మూలంగానే మళ్ళీ మళ్ళీ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ర్యాగింగ్ నిరోధక కమిటీలు ప్రతీ విద్యా సంస్థలో ఉండాలని 1997 ర్యాగింగ్ నిరోధక చట్టం, 2009 సుప్రీం కోర్ట్ గైడ్ లైన్స్ తెలియజేస్తున్నా. మన రాష్ట్రంలో అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారన్నారు. 2022 లో మన రాష్ట్రం నుండి 32 ర్యాగింగ్ కేసులు యూజీసీకి ఫిర్యాదులు వచ్చినట్లు కేంద్ర మానవవనరుల శాఖ తెలిపిందన్నారు. 2019లో నిజామాబాద్ మెడికల్ కళాశాలలో, 2022 నవంబర్ సూర్యాపేట మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ జరిగిన విద్యార్థులను సస్పెండ్ చేశారు. కానీ అవగాహన కల్పించడం లేదన్నారు. ప్రీతి ర్యాగింగ్ గురైన కళాశాలలో గతంలో ర్యాగింగ్ చేస్తున్నారంటూ ప్రధానికి 20 మంది విద్యార్థులు ట్వీట్ చేసిన కళాశాల యాజమాన్యం ర్యాగింగ్ కాదని కొట్టి పారే శారన్నారు. మెడికల్ కళాశాలలో పెరుతున్న ర్యాగింగ్ సం స్కృతిని తరిమేందుకు 'యూజీసీ, ర్యాగింగ్ మార్గదర్శకాలు' పాటించాలని యాంటి ర్యాగింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసి ఆయా నెంబర్లు బ్యానర్స్, పోస్టర్లు, కరపత్రాలు, ద్వారా ప్రచారం చేయాలన్నారు. ప్రతి విద్యాసంస్థలలో కంప్లైంట్ బాక్స్ పెట్టాలన్నారు. ప్రీతీ, రక్షీత కుటుంబాలకు ఆదుకో వాలని, నిందితులను కఠీనంగా శిక్షించాలని ప్రిన్సిపాల్‌ను,-హెచ్‌ఓడిలను సస్పెండ్ చేయాలన్నారు. మొబైల్ వచ్చిన తర్వాత విద్యార్థులు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని యూట్యూబ్ జబర్దస్త్ రకరకాల టీవీ షోలు విద్యార్థులను ప్రభావితం చేస్తున్నాయని.. కాబట్టి వాటిని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మూలించాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, పాండు, శ్రీకాంత్, రాజు, జహీరాబాద్‌లో మల్లేష్, అతీక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డీటీహెచ్ రీఛార్జ్ డబ్బును అన్యాయంగా కూల్చేశారు

నవతెలంగాణ-సంగారెడ్డి

డీటీహెచ్ రీఛార్జ్ డబ్బాను అన్యాయంగా కూల్చేశారని.. దానికి నష్టపరిహారం చెల్లించాలని, డబ్బా పెట్టేందుకు అనుమతి ఇవ్వాలని ఎం. ప్రేమ్ కుమార్ సోమవారం ఆర్‌డీఓకు వినతి పత్రం అందజేశారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మంజీరానగర్‌కు చెందిన ప్రేమ్‌కుమార్ సాయిబాబా కమాన్ వద్ద డిటిహెచ్ డబ్బా పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. అయితే స్థానిక కౌన్సిలర్ భర్త ఉదయ భాస్కర్ ఒత్తిడి మేరకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు తన డబ్బాను తొలగించారని ప్రేమ్‌కుమార్ ఆరోపించాడు. ఆ డబ్బాలో రెండు లక్షల విలువ చేసే టీవీ, కంప్యూటర్ ప్రింటర్ సోలార్ మెషిన్ ఉన్నాయన్నారు. 2021 ఫిబ్రవరి 23న డబ్బాను తొలగించారని.. నాటి నుండి నేటి వరకు 18 సార్లు అధికారులకు విన్నవించుకున్నా ఫలితం దక్కలేదని ఆవేదన చెందాడు. తనకు జీవనో పాధిగా ఉన్న డబ్బాను తీసుకెళ్లారని.. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కేవలం దళితుడైన చిన్నచూపుతోనే కౌన్సిలర్ భర్త తనను ఇబ్బంది పెడుతున్నాడని ఆవేదన చెందారు. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



జోగిపేట లయన్స్ క్లబ్‌కు 16 అవార్డులు



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట లయన్స్ క్లబ్‌కు 16 అవార్డులు వచ్చాయని జోన్ చైర్మెన్ ఆకుల రాంబాబు, జోగిపేట పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు తోట్ల రామకృష్ణ తెలిపారు. నారాయణఖేడ్ పట్టణంలో ఆదివారం రాత్రి జరిగిన రీజియన్ కాన్ఫరెన్స్‌లో జోగిపేట పట్టణ లయన్స్ క్లబ్‌కు 16 అవార్డులు అందజేశారు. ఇటీవల కాలంలో జోగిపేట ప్రాంతంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ఈ అవార్డులు వచ్చినట్లు వారు తెలిపారు. బెస్ట్ లయన్స్ క్లబ్ అవార్డు, బెస్ట్ జోన్ చైర్మన్, ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రెటరీ, బెస్ట్ ట్రెజరర్, డయాబెటిస్, లీగల్ సర్వీసెస్, బెస్ట్ డిస్టిక్ సెక్రటరీస్, బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్, పలు సేవా కార్యక్రమాలకు గాను అవార్డులు దక్కాయి. అవార్డులను ఎల్‌సిఐఎఫ్ నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. బాబురావు, మాజీ గవర్నర్లు డాక్టర్ ఎస్. రవీందర్ గౌడ్, ఓబుల్ రెడ్డి, టివిపి చారి, మామిడాల శ్రీనివాస్, ఫస్ట్ గవర్నర్ లక్ష్మి, సెకండ్ గవర్నర్ నగేష్ పంపాటి, జిల్లా సెక్రెటరీ నరసింహ రాజు, రీజియన్ చైర్మెన్ దిగంబర్ రావు చేతుల మీదుగా అవార్డులు అందుకున్నట్లు వారు తెలిపారు. జోగిపేట క్లబ్ చేస్తున్న సేవలకు ఈ అవార్డులు నిదర్శనం అన్నారు. మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీంద్ర గౌడ్, మాజీ రీజియన్ చైర్మెన్ ఎస్.కృష్ణారెడ్డి, జిల్లా డయాబెటిస్ సెక్రటరీ డాక్టర్ కే అనంతరెడ్డి, జోన్ చైర్మెన్ ఆకుల రాంబాబు, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ,, సభ్యులు ప్రదీప్ గౌడ్, మల్లేష్, సంతోష్, లియో క్లబ్ అధ్యక్షులు ప్రీతం నంద, జోగిపట డిగ్రీ లెక్చరర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంగారెడ్డి

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న తలపెట్టిన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ, రైతు, వ్యకాస సంఘాల ఆధ్వర్యంలో కేవల్ కిషన్ భవన్‌లో జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కుల మీద దాడి చేస్తూ.. పెట్టుబడిదారులకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తున్నదన్నారు. కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తే.. ఏడాది కాలం పోరాటం చేసి రైతు వ్యతిరేక చట్టం తిప్పి కొట్టిన చరిత్ర రైతాంగానికి ఉందని గుర్తు చేశారు. మొన్న బడ్జెట్‌లో ఉపాధి హామీకి రూ.30 వేల కోట్లు తగ్గించిందన్నారు. ఉపాధి హామీని పేదలకు దూరం చేసే కుట్ర పన్నుతున్నదన్నారు. మోడీ ప్రభుత్వం ఈ తొమ్మిదేండ్ల కాలంలో విపరీతంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. అందుకే రైతులు కార్మికులు కూలీలు లక్షలాదిగా ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీ వెళ్లి మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ఉపాధ్యక్షులు కే.రాజయ్య, రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసిం హారెడ్డి, రాజయ్య, వ్యవసాయ కార్యసంఘం జిల్లా కార్యదర్శి నర్సింలు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు, యాదవ రెడ్డి, సీఐటీయూ నాయకులు యాదగిరి, నరసింహ రెడ్డి, విద్యా సాగర్, బాబురావు, నాగేశ్వరరావు, ప్రసన్న, అనంతరావు, రాములు, వివిధ సంఘాల నాయకులు, కార్మికులు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఉపాధి హామీ బకాయిలను విడుదల చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధి హామీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రీవెన్స్ హాల్‌లో సంగారెడ్డి ఆర్‌డిఓ మెంచు నాగేష్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా పరిధిలోని అనేక గ్రామాల్లో 6 వారాల నుండి 10 వారాల వరకు ఉపాధి హామీ డబ్బులు ఉన్నాయని.. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదలు 10 వారాలుగా డబ్బులు రాకపోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. 15 రోజులలోపు ఉపాధి బకాయిలు ఇవ్వాలని చట్టం చెబుతున్నా.. సమయానికి డబ్బులు రావడం లేదన్నారు. ఉపాధి హామీ డబ్బులు ఇప్పించుటలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని వెంటనే బకాయిలను ఇప్పించాలని కోరారు. లేనియెడల కూలీలతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు శేఖర్, సుజాత, నర్సిములు, రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మాణిక్‌రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సోమవారం పటాన్‌చెరు. రామచంద్రాపురం మండలాల్లోని ఉన్నత పాఠశాలలు,కళాశాలలను సందర్శించి, ఉపాధ్యాయ అధ్యాపకులను అభ్యర్థించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీపీఎస్, యన్ఇపి-2020లను రద్దు చేయాలని, భాషా పండితులు, పీఈటీలకు అప్ గ్రెడేషన్, కోర్టులో ఉన్న వివిధ అంశాలపై జోక్యం చేసుకొని పదోన్నతులు, బదిలీల ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రతినెలా మొదటి తేదీ నాడే జీతాలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు సత్వరమే మంజూరు చేయాలని, రెసిడెన్షియల్, కేజీబీవీ యుఆర్ఎస్ లలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు సమాన పనికి సమాన వేతనం, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, పిఆర్సి అనుబంధ జీవోలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు, కాంట్రాక్టు-ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న అధ్యాపకులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 40 ఏండ్లుగా ఉన్నత విద్యారంగంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా, నిబద్ధతగా పనిచేసి, ఎన్నో పోరాటాల్లో భాగస్వాములైన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు పాపన్నగారి మాణిక్య రెడ్డిని ఉపాధ్యాయులు, అధ్యాపకులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలిపారు. జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు. రామచంద్రాపురం మండల అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, డానియల్. పటాన్ చెరు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఏసు పాదం, ప్రభాకర్ నాయకులు శంకర్ బాబు కిష్టయ్య, అరుణ, వైడూర్యం, నాగేశ్వర్ పాల్గొన్నారు.



జర్నలిస్టుల ఇళ్లస్థలాలను అడ్డుకోవడం సరికాదు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజకవర్గ కేంద్ర విలేకరులకు ఇటీవల ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహకారంతో కేటాయించిన ఇండస్థలాలను కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారని.. ఇది సరికాదని అందోల్ నియోజకవర్గం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా నేతలు ప్రదీప్ గౌడ్, రాజశేఖర్, సత్యంలు అన్నారు. సోమవారం వారు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఇండ్లల్లో అనుచరుల కోసం రాజకీయ నాయకులు జోక్యం చేసుకుం టున్నారని ఆరోపించారు. మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా, మాజీ మంత్రి బాబూమోహన్ అనుచరులు లేనిపోని అవాంతం ాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వారి అనుచరుల ను కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వడంపై కొందరు స్థానికులు సమాచార హక్కు చట్టం ద్వారా కోర్టుకు వెళ్తామంటున్నారని.. ఇళ్ల స్థలాలు జర్నలిస్టుల హక్కు అన్నారు. జర్నలిస్టులకు అన్యాయం చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నారని కొందరు దొడ్డి దారిన అక్రిడేషన్లు తీసుకొని, లేనిపోని అవాస్తవ ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఆయా పార్టీల నాయకులు, సామాజిక కార్యకర్తలు జర్నలిస్టుల పట్ల కక్షపూరిత ప్రయత్నాలు మానుకోవాలన్నారు. లేనిపక్షంలో జిల్లా, రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు చేపడతామని వారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జర్నలిస్టు సంఘం నాయకులు ఆకుల రాంబాబు, నాయకులుపి. సంతోష్, జి. సంతోష్, శ్రీనివాస్, రాజేష్, కాశీనాథ్, సంజీవ్, కుమార్ గౌడ్, అనిల్, ఉమా శంకర్, అశోక్, కుమార్, నర్సింలు, మధు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం బైకాట్ చేసిన కౌన్సిలర్లు

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట మున్సిపాలిటీలో బడ్జెట్ సమావేశం తర్వాత.. ప్రతినెలా జరిగే సర్వసభ్య సమావేశాన్ని సోమవారం మున్సిపల్ చైర్మెన్ అభ్యర్థిగా వడ్ల మహేశ్వరి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు బైకాట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయితే మున్సిపల్ చైర్‌పర్సన్‌పై ఈనెల 15న సెక్షన్ 37 ప్రకారం జిల్లా పరిపాలన అధికారికి నోటీసు అందించామని.. అందుకే సమావేశం వాయిదా వేయాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డికి లిఖితపూర్వకమైన లేఖ అందజేశారు. అనంతరం వడ్ల మహేశ్వర ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు 15 మంది సమావేశాన్ని బైకాట్ చేశారు.



ఉన్నత పాఠశాలలో డీఈఓ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ- చేగుంట

పదవ తరగతిలో సీ గ్రేడ్ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని, అందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమని మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్ పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు ఏ విధంగా జరుగుతున్నాయి, జవాబు పత్రాల మూల్యాంకలను పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను చూశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టుల వారిగా విద్యార్థులకు చక్కని బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదవ తరగతిల్లో మంచి ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-నర్సాపూర్

పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని గోమారం సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి అన్నారు. సోమవారం శివంపేట మండల పరిధిలోని గోమారం జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని సూచించారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు టీవీలు, సెల్ ఫోన్‌లకు దూరంగా ఉండి మంచిగా చదివి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నరసింహారెడ్డి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్. ఉపాధ్యాయులు రవి బాబు, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే బోరు



నవతెలంగాణ-టేక్మాల్

ప్రజల దాహార్తిని తీర్చేందుకే నూతనంగా బోరు వేయడం జరిగిందని జెడ్పీటీసీ సర్వని సరోజ మల్లేశం అన్నారు. సోమవారం టేక్మాల్ మండలం తంప్లూర్ గ్రామంలో నిధులతో బోర్ వేయించి, మోటార్‌ను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తీవాసుల దాహార్తిని తీర్చేందుకే బోరు వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగయ్య, ఎంపీటీసీ భూమయ్య, ఉపసర్పంచ్ ఖాశీశ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తుఖరామ్ గౌడ్ ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జాతీయ ఉపాధి హామీ పనులు ప్రారంభం



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలోని 'కంటయ్య కుంట" లో సోమవారం గ్రామ సర్పంచ్ అనూష ఎంపీటీసీ లహరిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని చేపట్టిందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాబు, గ్రామ కార్యదర్శి నర్సింలు, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్, బీఆర్ఎస్ నాయకులు కిష్టారెడ్డి, లక్ష్మినర్సింలు, ఉపాధి హామీ కూలీలు బండారి చంద్రకళ, గరుగుల మంజుల, రాజవ్వ , బండారి నాగమణి కవిత, లావణ్య, నరసవ్వ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయంలో చోరీ



నవతెలంగాణ-చిలిపిఛెడ్

మండలంలోని చండూర్ గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. చిలిపిచెడ్ ఎఎస్సై మిస్బావోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం రామలింగేశ్వర స్వామి ఆలయంలో రెండు వెండి నాగ పడగలు, ఒక మకర తోరణాన్ని దుండగులు దొంగలించారు. ఆలయ వాచ్‌మెన్ తమ్మలి నాగయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మిస్బావోద్దీన్ తెలిపారు. సంఘటన స్థలానికి క్లూస్ టీం సిబ్బంది చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. దొంగలను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

రాంపూర్ శివారులో ఘటన



నవతెలంగాణ-కొల్చారం

అనుమానస్పద స్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన కొల్చారం మండలం రాంపూర్ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కౌడిపల్లి మండలం ముంద్రాయి గ్రామానికి చెందిన గొల్ల ప్రమీల (45)గా గుర్తించినట్లు తెలిసింది. మహిళ మృతదేహం నీటి గుంతలో పడి ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది. వ్యవసాయ పనుల నిమిత్తం అటువైపు వెళ్లిన రైతులు మహిళ మృతదేహాన్ని చూసి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న కొల్చారం పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని శవాన్ని నీటి గుంతో నుంచి ఒడ్డుకు తీసి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్‌ను ఫోన్‌లో వివరణ కోరేందుకు యత్నించగా అందుబాటులోకి రాలేదు.

ఏడుపాయల్లో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల పరిసరాల్లోని మంజీరా నది రెండో వంతెన సమీపంలో కుళ్లిన స్థితిలో ఓ గుర్తు తెలియని మహిళా మృత దేహం సోమవారం లభ్యమైనట్లు ఎస్ఐ విజయకుమార్ తెలిపారు. అటవీ ప్రాంతంలో 50 నుంచి 55 మధ్య వయస్సు కలిగి, ఆరెంజ్ రంగు డబ్బాలు గల చీర, ముదురు నీలం రంగు జాకెట్టు ధరించి ఉంది. మహిళా శరీరంపై ఎలాంటి గాయాలు లేవు. జాతరకు వచ్చి అనారోగ్యంతో వారం రోజుల క్రితం మరణించి ఉంటారని అంచనా వేస్తున్నారు. మృత దేహానికి సమీంపంలో నల్లని బార్డర్ గల పింక్ రంగు చీర, గులాబీ రంగు జాకెట్టు, ఎర్రటి లంగ, పసుపు, తెలుపు గీతలు గల తువ్వాల, నలుపు, ఎరుపు రంగు గల బ్యాగు దానిలో స్టీలు చెంబు ఉంది. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.సంబంధీకులు ఎవరైనా ఉంటే ఫోన్ నెం.9440627014లో సంప్రదించాలని ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నర్సాపూర్ : చేపలు పట్టడానికి వెళ్లి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో ఆదివారం రాత్రి జరిగింది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన పదం గళ్ళ అంజయ్య (45) ఆదివారం సాయంత్రం గ్రామ సమీపంలోని పెద్ద చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. అక్కడ ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగిపోయి అంజయ్య మృతి చెందాడు. మృతుడి భార్య షేకమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు

ప్రీతి మరణంపై జ్యుడీషియల్ న్యాయవిచరణ జరిపించాలి

దళిత సంఘాల నాయకుల డిమాండ్



నవతెలంగాణ-వెల్దుర్తి

మెడికల్ పీజీ విద్యార్థిని ధారావతు ప్రీతి మరణంపై జ్యుడీషియల్ న్యాయ విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మాసాయిపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రీతి మరణంపై వెంటనే విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రీతి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలన్నారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మాసయ్యపేట యాదగిరి మాదిగ, పీఏసీఎస్ డైరెక్టర్ ఊదండపురం నరసింహులు, ముస్లిం మైనార్టీ నాయకులు మక్బుద్, నాయకులు ఎర్ర స్వామి, గుడి రమేష్ పాల్గొన్నారు

బాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



నవతెలంగాణ-చేగుంట : బాల్య వివాహాల వల్ల నష్టం, అలాగే బాల కార్మికుల వల్ల జరిగే నష్టాలు గ్రామాలలో ప్రజలకు వివరించాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన బాలల పరిరక్షణ కమిటీ సభకు ఆయన హాజరై మాట్లాడారు. బాలల పరిరక్షణ కోసం కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అలాంటప్పుడే బాలలను పరిరక్షించుకోవచ్చని, హక్కులను కాపాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అనిల్ కుమార్, పీసీపీఓ కర్ణ షీలా, ఎస్సై ప్రకాష్ గౌడ్, కమిటీ సభ్యులు సంపతి, లక్ష్మీ నరసమ్మ, మాధవి, సుజాత, ఫార్మసిస్టు పడగయ్య, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దస్టుతోనే సీసీ రోడ్లు .. పట్టించుకోని అధికారులు





- మన్నిక లేని సీసీ రోడ్లు

నవతెలంగాణ-నిజాంపేట

గ్రామాలలో సీసీ రోడ్లు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నది. కొందరు కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చిన రీతిలో డస్ట్ కలుపుతూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా సీసీ రోడ్లు వేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇసుక, కంకర, సిమెంటు సమపాళ్లలో కలుపుతూ సీసీ రోడ్లు వేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ అదేమీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చిన రీతిలో సీసీ రోడ్లు వేస్తున్నారని, భవిష్యత్తులో పగిలిపోయే పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్తుల పేర్కొంటున్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రూ.70 లక్షలు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రూ.10 లక్షలను సీసీ రోడ్ల కోసం కేటాయించారన్నారు. సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డస్ట్‌తో సీసీ రోడ్డు వేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. సీసీ రోడ్డు వేసిన తర్వాత వాటర్ ప్యూరింగ్ చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు వెంటనే స్పందించి సదరు కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



- ర్యాగింగ్ పేరుతో రాష్ట్రంలో ముగ్గురు అమ్మాయిలు బలి
- పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- ర్యాగింగ్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్



నవతెలంగాణ-మెదక్ టౌన్

వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ లో జూనియర్ విద్యార్థినిపై ర్యాగింగ్‌కు పాల్పడ్డ సీనియర్ విద్యార్థి సైఫ్‌ను ఉరి తీయాలని డిమాండ్ చేస్తు ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ సంతోష్ మాట్లాడుతూ గత మూడు రోజుల కిందట వరంగల్ కాకతీయ యూనివర్సిటీ కళాశాలలో పీజీ మొదటి సంవత్సరంలో చదువుతున్న డాక్టర్ ప్రీతి ఆదివారం రాత్రి 9 గంటలకు నిమ్స్ హాస్పటల్లో తుది శ్వాస విడిచిందన్నారు. ప్రీతి ఘటన జరిగి రెండు రోజులు గడవక ముందే వరంగల్ జిల్లాలోని నర్సంపేటలోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీ మూడో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి మరో విద్యార్థితో కలిసి ఉన్న ఫోటోలను సామూహిక మధ్యమాలలో పోస్ట్ చేయడంతో మనస్థాపానికి గురై వరంగల్ నగరంలోని తన బంధువుల ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందన్నారు. జయముఖి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి రక్షిత (20) సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ కారణంగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కళాశాల విద్యార్థులు ర్యాగింగ్ జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినా కళాశాల యాజమాన్యం సీనియర్‌లపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అమ్మాయిలు చనిపోవడానికి కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా నాయకులు దుర్గేష్, సాయికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో ....

కాకతీయ మెడికల్ కళాశాలకు చెందిన విద్యార్థిని ప్రీతి చావుకు కారణమైన సైఫ్‌ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏబీవీపీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మెదక్ జిల్లా కన్వీనర్ శశికాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దేవాలయాలవంటి విద్యాలయాల్లో కూడా విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. ర్యాగింగ్ అనే భూతాన్ని కళాశాల నుంచి తరిమేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రీతి సంఘటనకు సంబంధించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఏబీవీపీ డిమాండ్ చేశారు. సైఫ్ అనే వ్యక్తి ఒక సీనియర్ విద్యార్థిగా మాత్రమే చూస్తున్నారు కానీ అతని యొక్క వివరాలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇంతటి ఉన్మాదానికి పాల్పడ్డ వ్యక్తిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటన్నారు. సైకో సైఫ్ వేధించడం వల్లనే ప్రీతి ప్రాణాలు కోల్పోయిందన్నారు. ఈ సైకో సైఫ్‌ను ఉరితీయాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ సాధారణంగా జరిగేది అని మాట్లాడిన యూనివర్సిటీ కే ఎం సి మెడికల్ కళాశాల యాజమాన్యాన్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భాను ప్రసాద్, నగర సంయుక్త కార్యదర్శి ఉదయ్, నాయకులు విష్ణు, విజ్ఞాన్, భరత్, రాజేష్, మనోజ్, అశోక్ పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు పుస్తెమట్టెలు





నవతెలంగాణ-రామాయంపేట

పట్టణంలోని నిరుపేదలైన ముత్తరగళ్ళ శ్యామల యాదగిరి దంపతుల కుమార్తె మేఘన వివాహానికి హాజరైన సంఘ సేవకుడు ఎర్రం అంజనేయిలు పుస్తెమట్టెలు అందజేశారు. నాగలక్ష్మి దంపతుల చేతుల మీదుగా వధువుకు పుస్తె మట్టెలను అందజేసి ఆశీర్వదించారు. మండల పరిధిలో ఇప్పటివరకు 105 మంది అమ్మాయిల వివాహాలకు పుస్తె మట్టెలు అందించినట్టు ఎర్రం ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రొయ్యల పోచయ్య, రొయ్యల కిషన్, కర్రె నరేందర్, పోచమ్మల కిషన్, గంగేరి పోచయ్య, పెంట మీది శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చేగుంట

మండల కేంద్రానికి చెందిన బక్కొల్ల పోచమ్మ, సాదుల కోడలు సరిత వివాహానికి హాజరైన ఎంపీపీ మసుల శ్రీనివాస్ పుస్తె మట్టెలు నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ అయిత రఘురాములు, సంజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణనంద జీ మహారాజ్‌ను దర్శించుకున్న సునీతా రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

హిమాలయాలకు చెందిన సిద్ధయోగి శ్రీ కృష్ణానంద జీ మహారాజ్‌ను సద్గురు దామ ఆశ్రమం చిప్పల్ తుర్తిలో సోమవారం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. సద్గురు దామ ఆశ్రమం చిప్పల్ తుర్తిలో మూడు రోజుల పాటు జరుగనున్న ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు అయిన సోమవారం మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి చేరుకుని, సిద్ధయోగి శ్రీ కృష్ణానంద జీ మహరాజ్‌ను దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ మండల పరిధిలోని చిప్పల్‌తుర్తిలో సద్గురు దామ ఆశ్రమం ఏర్పాటు చేయడం చాల సంతోషకరమన్నారు. మూడు రోజుల పాటు జరుగు కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం ఏర్పటు చేయడం చాలా సంతోషకరమన్నారు. కబీర్‌సేన రాష్ట్ర అధ్యక్షులు చత్రునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు చాలా బాగున్నాయని వారి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శామల లక్ష్మణ్ గౌడ్ ,శ్రీనివాస్, నర్సింగ్ నాయక్ ఎంపిటిసి సంధ్యారాణి,బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి సత్యం గౌడ్ పాల్గొన్నారు.

సైన్స్ ఫేర్‌కు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ రాక

నవతెలంగాణ-రేగోడు

రేగోడు మోడల్ పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయప్రకాష్ తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ హాజరు కానున్నారని తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు, అధికారులు, మండల ప్రజలు సైన్స్ ఫేర్‌కు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గిరిజన భూములపై హక్కులు కల్పించాలి

- దీక్షలు చేపట్టి తహసీల్దార్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-పాపన్నపేట : రెవిన్యూ అధికారులు పట్టాలిచ్చిన భూమిని అటవీశాఖ అధికారులు మాదేనంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల పరిధిలోని చిత్రియల తాండ గిరిజన రైతులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్ 73లో తరతరాలుగా పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. 1992 సంవత్సరంలో రెవిన్యూ సిబ్బంది సర్వే నిర్వహించి జీవో నెంబర్. బీ/1723/92 భూహక్కు పత్రాలను కల్పించారని వారు వివరించారు. గత కొన్ని రోజులుగా అటవీశాఖ అధికారులు ఈ భూమి అడవిశాఖకు చెందిందని హెచ్చరిస్తూ పంటలు పండించకుండా తమను అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వగా ఫారెస్ట్ అధికారులు తమ భూమి అంటూ భూమి సాగు చేయనీయకపోవడం ఎంతవరకు సమంజసమంటూ వారు ప్రశ్నిస్తున్నారు. తమకు భూమిపై పూర్తి హక్కులు కల్పించాలని నిరసన దీక్షకు దిగారు. ఈ మేరకు ఇన్చార్జి తహసీల్దార్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి లక్ష్మణ్, లంబాడి రాములు, పీరియ, కిషన్ బక్ష, జెక్య, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ,సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన

నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండలపరిధిలోని కల్వకుంట, చల్మేడ గ్రామాలలో సోమవారం పంచాయతీ రాజ్ డీఈ పాండురంగా రెడ్డి పర్యటించారు. ఈ మేరకు ఆయన కల్వకుంట, చల్మేడ గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్ ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. సర్పంచ్ నరసింహ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నరసింహ రెడ్డి, కల్వకుం ట పిఏసీఎస్ మాజీ చైర్మన్ మధుసూ దన్ రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



జాతీయస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

- కరాటేలో ప్రతిభ కనబర్చిన 'పేట' విద్యార్థులు
- 37 మంది విద్యార్థులకు పథకాలు
- గ్రాండ్ మాస్టర్ హరి ప్రసాద్, విద్యార్థులను అభినందించిన ప్రముఖులు

నవతెలంగాణ-రామాయంపేట

సిద్దిపేటలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రామాయంపేట విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. సోమవారం సిద్దిపేటలోని మార్కెట్ కమిటీలో మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రారంభించిన నేషనల్ లెవెల్ కరాటే పోటీల్లో రామాయపేట నుంచి 43 మంది విద్యార్థులు పోటీ పడ్డారు. అందులో 37 మంది విద్యార్థులు పథకాలు సాధించారు. 21 మంది విద్యార్థులు బంగారు పథకాలు, 8 మంది వెండి పథకాలు, 8 మంది కాంస్య పథకాలను గెలుపొందారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, స్థానిక సిఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎసై రంజిత్ కుమార్‌తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. వారికి ట్రైనర్‌గా ఉన్న గ్రాండ్ మాస్టర్ రొయ్యల హరిప్రసాద్‌ను వారు అభినందించారు.



- జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-వెల్దుర్తి

జాతీయస్థాయి కరాటే పోటీల్లో 20 గోల్డ్ మెడల్స్ సాధించిన ఘనత జెడ్పీహెచ్ఎస్ వెల్దుర్తి పాఠశాల విద్యార్థులకు దక్కిందని ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్ సింగ్ రాథోడ్ అన్నారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య అధ్యక్షతన విద్యార్థులకు సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం సిద్దిపేట జిల్లాలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. వెల్దుర్తి జెడ్పీహెచ్ఎస్ నుంచి 25 మంది విద్యార్థులు పాల్గొని 20 మంది విద్యార్థులు 20 గోల్డ్ మెడల్స్ సాధించిన ఘనత మన పాఠశాలకే దక్కిందన్నారు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.



పురుషుల పొదుపు సంఘం అధ్యక్షునిగా ప్రభాకర్



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని 2వ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షునిగా పిల్లి ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పర్యవేక్షకుడు సామ మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పొదుపు సంఘం ఆవరణలో 9వ వార్షిక మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా నాలుగవసారి అధ్యక్షుడిగా ప్రభాకర్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా నియామకమైన అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉపాధ్యక్షులుగా పెండెల మల్లయ్య, పాలకవర్గ సభ్యులుగా పిల్లి రమేష్, బిగుళ్ళ ఇస్సాక్, ఎర్రవెల్లి ఎల్లయ్య, తలారి సుధాకర్, శ్రావణపెల్లి రాజు, బందెల రాజమౌళి, పోతు సుదర్శన్, గూళ్ళ శ్రీనివాస్, పొన్నాల లక్ష్మయ్య, శ్రావణపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మిర్జాపూర్‌లో పొదుపు సంఘం 23వ వార్షిక మహాసభ



నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని మిర్జాపూర్‌లో పురుషుల పొదుపు సంఘం 23 వ వార్షిక మహాసభ సోమవారం నిర్వహించారు. సంఘంలో ఉన్న ప్రతి సభ్యుడు ఇన్సూరెన్స్ చేసుకోవాలని సంఘం గణకులు చంద్రమౌళి తెలిపారు. కార్యక్రమంలో లో పొన్న బోయిన శ్రీనివాస్, అధ్యక్షుడు సురంపెల్లి రమేష్, ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్,అ రాజిరెడ్డి, భాస్కర్, శ్రీనివాస్, వేణు, కొమ్రయ్య సిద్దిరములు, బిక్షపతి, కుమారస్వామి, శ్రీశైలం, రాజు, కనకయ్య, కార్తిక్, మొండయ్య, కిరణ్, రాజు నాయక్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ పార్కు కు మోక్షం ఎప్పుడో ?

- 2020లో శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- రూ.1.25 కోట్ల నిధుల ప్రతిపాదన





నవతెలంగాణ -గజ్వేల్

మూడు సంవత్సరాలుగా గజ్వేల్ పట్టణంలో రాజీవ్ పార్క్ పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. పార్కు ఎప్పుడు మోక్షము కలుగుతుందని స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్నారు. 2020లో ప్రారంభమైన ఈ పనులు మూడు సంవత్సరాలుగా ఆగుతూ సాగుతూ కొనసాగుతున్నాయి. స్థానిక ప్రజలకు మంచి పార్కు లేకపోవడంతో ఈ పార్క్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. గతంలో ఉన్న పార్కుని కూల్చివేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గజ్వేల్ పట్టణం ఎంతో ఆహ్లా దయాకరమైన రాజీవ్ పార్క్ ను తెలంగాణ ప్రభుత్వం అవగాహన లేకుండా కూల్చివేసింది. తిరిగి పార్కును పెద్దదిగా చేయాలని 2020లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. రు. కోటి 25లక్షలు నిధులు మంజూరు చేశారు. అప్పటికే కాంగ్రెస్ సమయంలో అప్పటి మంత్రి గీతారెడ్డి ఆమె జన్మదిన కానుకగా ఈ పార్కును ఏర్పాటు చేశారు. గజ్వేల్ పట్టణ ప్రజలు నిత్యం సాయంత్రం పార్కు వెళ్లి చిన్నపిల్లలతో సేద తీర్చుకునేవారు. పార్కు అర ఎకరంలోనే ఉందని



ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోవడంతో ఇంత పెద్ద పట్టణానికి చిన్న పార్కు సరిపోదని రాజిరెడ్డిపల్లి కుంట కింద ఉన్న మిగతా భూమిని తీసుకొని పార్కు విస్తరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. శిఖం భూమి కావడం వల్ల పార్కును విస్తరించేందుకు వీలుండదని స్థానికులు తెలిపారు. ఉన్న స్థలంలోనే పార్కులు మార్పులు చేర్పులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం అధికారులు భావించినప్పటికీ గత మూడు సంవత్సరాలుగా పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. కోటి 25 లక్షలతో చేపట్టవలసి ఉంది. ఇప్పటివరకు 50 లక్షలు మాత్రమే మంజూరైనట్లు ప్రజాప్రతినిధులు తెలుపుతున్నారు. పనులు ఆగి సాగుతున్నాయి. శనివారం నవ తెలంగాణ పార్కును పరిశీలించింది. పనులు పెద్దగా నాణ్యతగా సాగటం లేదని స్పష్టమవుతుంది. గతంలో పార్కు ప్రజలు ఇతరులను ఆకర్షించే విధంగా ఉండేది. ప్రస్తుతం పార్కు చేపడుతున్న పనులకు కనీసం క్యూరింగ్ చేసే పరిస్థితి కూడా లేదు. సంబంధిత కాంట్రాక్టర్ పని చేశామా అన్నట్టు కనిపిస్తుంది. సేద తీరడానికి వెళ్లే ప్రజలకు ఈ పార్క్ పెద్దగా కనిపించదు. గతంలో పార్కు ఉదయం సాయంత్రం స్థానికులు వందల మంది వాకింగ్ చేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోయింది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రోడ్డుపై తిరగవలసిన పరిస్థితికి దారి తీసింది. పార్కు పూర్తిగా చెత్తాచెదారంతో నిండిపోయిన చెట్లతో దర్శనమిస్తుంది. సంబంధిత శాఖ అధికారులు పార్కు వైపు కన్నెత్తి చూడడం లేదు. పార్కు పనులు ఎలా కొనసాగుతున్నాయి. నాణ్యతగా ఉన్నాయా లేవా అనేది స్పెషల్ అధికారి కూడా పరిశీలించడం లేదని విమర్శలు ఉన్నాయి. స్థానికులు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో గీతారెడ్డి నిర్మాణం చేపట్టిన పార్క్ మాత్రమే బాగుండదని అందరూ గుర్తు చేసుకుంటున్నారు. ఉన్న స్థలంలోని ఉన్న మంచి పార్క్ కూల్చివేసి అందులోనే కోటి 20 లక్షలు పెట్టి తిరిగి మరమ్మతులు చేయడం ఏమిటి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. రాజుల పైసా రాళ్ల పాలనట్లు అనే చందంగా ఈ పార్క్ నిధులకు వర్తిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వెల్నెస్ సెంటర్‌లో వైద్యుల కొరత

నిపుణులైన వైద్యులను నియమిస్తే మరిన్ని సేవలు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా వ్యాప్తంగా సుమారు ఐదు వేల మంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, సుమారు 500లకుపైగా అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు, సుమారు 10 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో చాలా మందికి హెల్త్ కార్డులను ప్రభుత్వం జారీ చేసింది. హెల్త్ కార్డు కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులకు వైద్య సేవలను అందించడానికి మంత్రి హరీశ్ రావు కృషితో పట్టణంలోని పాత ఎంసీహెచ్ ఆసుపత్రి భవనంలో వెల్నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. సిద్దిపేటలోని వెల్నెస్ సెంటర్‌లో ఎంబీబీఎస్ డాక్టర్ (జనరల్ ఫిజీషియన్) ల కొరత తీవ్రంగా ఉంది. దీంతో ప్రతి నెల ఇక్కడ చూయించుకునే రోగులతో పాటు, కొత్తగా ఇతర వ్యాధులను చూపించుకోవడానికి వచ్చే వారు జనరల్ ఫిజీషియన్ లేక ఇబ్బందులు పడుతున్నారు.

జనవరి నుంచి ఖాళీ

సిద్దిపేటలో ఉన్న వెల్నెస్ సెంటర్లో జనరల్ ఫిజీషియన్ కొరతతో ఇక్కడికి వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. గత డిసెంబర్ వరకు జనరల్ ఫిజీషియన్ తన సేవలను అందించారు. జనవరి నుంచి జనరల్ ఫిజిషన్ లేకపోవడంతో రెగ్యులర్‌గా ఇక్కడ చూపించుకునే రోగులు తమ పాత చిట్టి (డాక్టర్ రాసిన ప్రిస్క్రిప్షన్) లను తీసుకువచ్చి ప్రస్తుతం వైద్య సేవలు అందిస్తున్న డెంటల్ డాక్టర్‌తో కానీ, ఇతర వైద్య సిబ్బందితో పాత మందులనే రాయించుకొని తీసుకొని గత రెండు నెలలుగా వెను తిరుగుతున్నారు. కొత్తగా ఏదైనా వ్యాధి వస్తే దానిని చూపించుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. వెంటనే మంత్రి హరీశ్ రావు స్పందించి ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులలో వైద్యులను నియమించాలని ఉద్యోగులు, జర్నలిస్టులు కోరుతున్నారు. స్పెషలిస్టులను నియమిస్తే మరింత ఉపయోగం ఉంటుంది. పట్టణంలోని వెల్నెస్ సెంటర్‌ను ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసు కుంటూ, తమకు వచ్చిన వ్యాధులను న్యాయం చేసుకుంటూ, అందిస్తున్న ఉచిత మందులను ఉపయోగించుకుంటున్నారు. సుమారుగా ప్రతిరోజు 50 మంది వరకు వ్యాధిగ్రస్తులు తమ వ్యాధులను నయం చేసుకోవడానికి వస్తున్నట్లు సమాచారం. ఏవైనా సెలవు రోజులు వస్తే ఆ మరుసటి రోజు సుమారు 100 నుండి 150 మంది వరకు రోగులు వస్తున్నట్లు తెలుస్తుంది. కానీ ఇప్పుడు జనరల్ ఫిజీషియన్లు లేకపోవడంతో కేవలం నెల నెల రెగ్యులర్‌గా మందులు వాడేవారు మాత్రమే తమ పాత చిట్టి లను తీసుకువచ్చి వాటి పై ఉన్న మందులను తీసుకొని వెళ్తున్నారు. కానీ జనరల్ ఫిజీషియన్‌లో ఉంటే ఇక్కడికి వచ్చే రోగులకు మంచి వైద్యం అందుతుందని, అంతేకాకుండా ఏదైనా స్పెషలిస్టు (ఆర్తో) డాక్టర్ ఉంటే ఇక్కడికి వచ్చే రోగులకు మరిన్ని వైద్య సేవలు అందించిన వారవుతారన్నారు. మంత్రి, వైద్య అధికారులు స్పందించి జనరల్ ఫిజీషియన్‌తో పాటు ఒక స్పెషలిస్టు వైద్యుని నియమిస్తే తమకు ఉపయోగకరంగా ఉంటుందని వ్యాధిగ్రస్తులు కోరుతున్నారు.

పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణానికి ఆహ్వానం



నవతెలంగాణ -దౌల్తాబాద్

మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో మార్చి 9, 10, 11, 12న జరిగే పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ మహోత్సవాలకు రావాలని మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డికి ముదిరాజ్ సంఘం సభ్యులు సోమవారం రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఆయన స్పందిస్తూ తప్పనిసరిగా వస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రాయపోల్ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, దౌల్తాబాద్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, గాజులపల్లి తాజా మాజీ సర్పంచ్ బొల్లి మాధవి చంద్రం, బిక్షపతి ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ



నవతెలంగాణ-వర్గల్

మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, మల్లన్న దేవస్థానం అభివృద్ధికై సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్, ఎంపీపీ లత రమేష్ గౌడ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, ఎంఆర్వో సతీష్ కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంతోష వెంకటేశం, బీఆర్ఎస్ నాయకులు నాగరాజు, యాదవ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న జాతరలో పాల్గొన్న ఎంపీ కొత్త



నవతెలంగాణ దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లోని శ్రీ స్వయంభూ శంబులింగేశ్వర దేవాలయం ప్రారంభంలో మల్లన్న జాతర గత మూడు రోజుల నుంచి జరుగుతోంది. మల్లన్న జాతరకు భక్తుల ఆహ్వాన మేరకు మెదక్ పార్లమెంట్ సభ్యుడు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు అయిన కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం సాయంత్రం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఆప్షన్ సభ్యులు రహీముద్దీన్, స్థానిక సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, దౌల్తాబాద్, దొమ్మాట మాజీ సర్పంచు లు ఆది వేణుగోపాల్, గన్నమనేని మోహనరావు, ఖలీల్, సంబరం నాగరాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో అన్నదానం



నవతెలంగాణ-మర్కుక్

తిరుపతి వెంకటేశ్వర్ల స్వామి దర్శనానికి కాలినడకన వెళ్లే భక్తులకు పాములపర్తిలో వ్యవసాయ క్షేత్రం ఉన్న ఈన కొండ చంద్రా రెడ్డి అన్నదానం చేసినట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి వెంకటేశ్వర స్వామి కాలినడకన వెళ్లే 2 వేల భక్తులకు అన్నదానం చేశామన్నారు. వర్గల్ పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ ,మహేశ్వర్ సింగ్, తిరుపతి కిష్టయ్య తదితరులున్నారు.

ప్రయాణికుల కోసం తాగునీరు ఏర్పాటు



నవతెలంగాణ- గజ్వేల్

వివిధ ప్రాంతాల నుంచి గజ్వేల్ బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికుల కోసం తాగునీరు ఏర్పాటు చేశామని మెదక్ రీజనల్ మేనేజర్ సుదర్శన్ అన్నారు. సోమవారం గజ్వేల్ బస్టాండులో తాగునీటి కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. సంగారెడ్డి, గజ్వేల్, సికింద్రాబాద్, చేర్యాల్, దుబ్బాక, రామాయంపేట్, భువనగిరి, యాదగిరిగుట్ట తదితర ప్రాంతాల నుంచి గజ్వేల్ బస్టాండ్ ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారని వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా వివిధ కళాశాల విద్యార్థులు బస్టాండ్‌కు వచ్చి బస్సు ఎక్కుతున్న సమయంలో తాగునీరు అవసరం ఉంటుందని గుర్తించి తాగునీరు ఏర్పాటు చేశామన్నారు. వేసవికాలం పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమం కొనసాగుతుం దన్నారు. ప్రయాణికులకు తాగునీటి ఇబ్బందులను రాకుండా చూస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ సురేఖ ఉన్నారు.

కంటి వెలుగు పేదలకు ఇంటి వెలుగు

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల



నవతెలంగాణ-సిద్దిపేట

రెండవ విడత కంటి వెలుగు నిరుపేదల కుటుంబాలకు ఇంటి వెలుగులుగా మారాయని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణ 11 వ వార్డులో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ భాగ్యలక్ష్మి-శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా మందులు, కండ్ల అద్దాలు, అవసరమైన వారికి ఆపరేషన్ కూడా చేయించనున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, టీఆర్ఎస్ నాయకులు రాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, అర్పిలు, అగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డికి బీఆర్ఎస్ నేతల సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక

బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన గుండవెళ్ళి ఎల్లారెడ్డిని గజ్వేల్ బీఆర్ఎస్ నేతలు సన్మానించారు. గజ్వేల్ పట్టణం పదో వార్డుకు చెందిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ గౌడ్, రాజేశం, జంగం వెంకట్ గౌడ్‌లు కలిసి సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలో గుండవెల్లి ఎల్లారెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి ల సారథ్యంలో జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, బట్టు ఎల్లం పలువురున్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని షాపూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ బాధ్యతలను నిర్వర్తించారు. చాలా ఉత్సాహంగా తరగతులలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలుగా శ్రీనిధి, ఉపాధ్యాయులుగా పావని, వర్ష, అజయ్, ద్వార కేతులు ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ కార్యక్రమం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అక్కెనపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో సోమవారం నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా గొర్ల షెడ్ల వద్ద గొర్రె పిల్లలకు నట్టల నివారణ టీకా, మందులు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, మండల కురుమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ బెదురు తిరుపతి, వెటర్నరీ డాక్టర్ రాంరెడ్డి, నాయకులు హనుమంతు, మల్లయ్య, కనకయ్య, రాములు, బాగయ్య, గొర్రె కాపర్లు, వెటర్నరీ సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.

సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ నిషేధం



నవతెలంగాణ-వర్గల్

గ్రామపంచాయతీ పరిధిలో సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ అమ్మకాలుగాని, వినియోగం జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మీనాజీపేట్ పంచాయితీ సెక్రటరీ బాబురావు తెలిపారు. మండలంలోని మీనాజీపేట్ గ్రామంలోని దుకాణదారులకు నోటీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 2022 జులై 1 నుండి రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ సంబంధిత 16 రకాల వస్తువులైన ఇయర్ బాడ్స్, బుడగలు, క్యాండీ, ప్లాస్టిక్ పుల్లలు, పేపర్ ప్లేట్స్, కప్పులు, గ్లాసులు, ఫోర్కు, చెంచాలు, కత్తులు, ట్రేలు, ప్లాస్టిక్ బాటిల్స్, థర్మకోల్, ని నిషేధించారు. సింగిల్ యుసేజ్ ప్లాస్టిక్ వస్తువుల తయారీ, నిల్వ చేయడం, అమ్మటం, కొనటం, చట్టరీత్య నేరము మొదటి సారి విక్రయించిన లక్ష రూపాయల జరిమాన, రెండో సారి విక్రయించిన రెండు లక్షల రూపాయల జరిమాన అలాగే కేంద్ర పర్యావరణ పరిరక్షణ చట్టం ఈపీఏ సెక్షన్ 15 ప్రకారం జైలు శిక్ష విధించబడుతుందని, బహిరంగంగా వ్యక్తులు, కానీ సంస్థలు కానీ ప్లాస్టిక్ వస్తువులు కాల్చిన 500 రూపాయల నుండి 5000 రూపాయల వరకు జరిమానా విధిస్తామని అన్నారు. గ్రామ ప్రజలు ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి రాక

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసేందుకు మంగళవారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రానున్నారని తహసీల్దారులు భూపతి, గోపాల్‌లు వేరువేరుగా విలేక రుల కు తెలియజేశారు. దూల్మిట్ట మండలాల్లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసేందుకు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మంగళవారం మండల కేంద్రానికి రానున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి కళ్యాణ లక్ష్మి లబ్దిదారులు అధికారులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని వారు కోరారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు తప్పనిసరిల



నవతెలంగాణ-తొగుట

గొర్రె, మేకలకు నట్టల నివారణ మందు తప్పనిసరిగా అందించాలని సర్పంచ్ బొడ్డు నర్సింలు అన్నారు. సోమవారం మండలంలోని చందాపూర్ గ్రామంలో గొర్రెలకు, మేకలకు నట్టలకు నివారణ కోసం మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ గొర్రెల, మేకల కాపలా దారులు జీవాలకు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా వాడాల ని సూచించారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను గొల్ల,కుర్మలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ నిహారిక తదితరులు ఉన్నారు.

స్కిల్స్ అండ్ నాలెడ్జ్ శిక్షణ తగతుల ముగింపు



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. సోమవారం మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్స్ వారు నాంది ఫౌండేషన్ సహకారంతో శిక్షణా తరగతులకు ముగింపు పలికారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.ఉమా శశి మాట్లాడుతూ దాదాపు 65 మంది విద్యార్థినులు ఆరు రోజుల పాటు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ శిక్షణ లో ఉద్యోగాలు సాధించడానికి అవసరమయ్యే మెలకువలను తెలియజేశారన్నారు. ముఖ్యంగా ఉద్యోగానికి అప్లికేషన్ పెట్టడం, రెస్యూమ్ రాయడం, ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలో నేర్పించారన్నారు. వేషధారణ, భాషా పట్టుత్వం, వ్యవహార శైలి, వ్యక్తిత్వ నైపుణ్యానికి సంబంధించిన అంశాలను విద్యార్థినులకు నేర్పించడం జరిగిందన్నారు.అనతి కాలంలో ఉత్తీర్ణత సాధించబోయే తృతీయ సంవత్సరపు డిగ్రీ విద్యార్థినులకు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం ఎంతో లాభదాయకంగా ఉందని టి ఎస్ కె సి కోఆర్డినేటర్ డా.శర్వాణి కొనియాడారు.అంతేకాకుండా విద్యార్థినుల శిక్షణా కార్యక్రమం వలన లభించే ఉద్యోగ అవకాశాల గురించి వివరించారన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యారనిలకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెంటార్ సి.హెచ్ సందీప్, కుమారి ప్రణీత, కుమారి వసంత, కుమారి శిరీన్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ కేఎంసీ మెడికల్ కాలేజీ విద్యార్థిని ప్రీతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ మిరు దొడ్డి

వరంగల్ కేఎంసీ మెడికల్ కాలేజీ విద్యార్థిని ప్రీతీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జ్‌తో సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీకాంత్ అన్నారు. మెడికల్ విద్యార్థి ప్రీతి మరణానికి కారణమైన సైఫ్, హెచ్ఓడీలను చట్టరీత్యా శిక్షించాలన్నారు. విద్యాసంస్థలలో ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. విద్యార్థుల పట్ల ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇబ్బంది పెట్టిన వారిపై చట్టపరమైన కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ నాయకులు రాజు నరేష్ తో తదితరులు ఉన్నారు.

రేపు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మార్చ్ 1వ తేదీన నిర్వహించే పదో తరగతి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని పవిత్ర జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటేష్ చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం విద్యార్థుల సమస్యల పైన కొట్లాడం కాకుండా విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభను గుర్తించడం కోసం ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం సంతోషకరమని అన్నారు.ఇలాంటి పరీక్షలు విద్యార్థులకు నిర్వహించడం వల్ల వాళ్లలో ఉన్న భయాన్ని తొలగించే విధంగా ఉంటుందని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులం దరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్ ,నాయకులు రోహిత్, కనకరాజు రాఘవ,భరత్ తదితరులు పాల్గొన్నారు.

సపాయి కార్మికుడికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-తొగుట

సపాయి కార్మికునికి ఆర్థిక సహాయం అందించామని సీనియర్ జర్నలిస్ట్, లింగాపూర్ పీఏసీఎస్ డైరె క్టర్ అలువాల కిష్టా గౌడ్ తెలిపారు. సోమవారం మండలంలోని ఎల్ బంజేరు పల్లి గ్రామానికి చెంది న సపాయి కార్మికుడు గుండెల్లి నర్సింలు తండ్రి రాములును శనివారం పాడి గేదె పొడవడంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన వారి కుటుంబాన్ని పరామర్శించి, మృతుని భార్య మాంకాలవ్వ ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మన్నే యాదగిరి, నాయకులు మంతూరి రమేష్,భుమొల్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



నవతెలంగాణ-నర్సాపూర్

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని నవాబుపేట గ్రామానికి చెందిన సుమారు 45 మంది యువకులు సోమవారం నర్సాపూర్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. అందులో భాగంగానే హత్నూర మండల పరిధిలోని నవాబుపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు బీజేపీలో చేరారన్నారు. బీజేపీలో చేరిన వారిలో వార్డు మెంబర్ జక్కుల పాండు, జక్కుల నారాయణ, శ్రీశైలం, మల్లేశం, శివ బీరప్ప, మహేష్, మల్లేష్, గణేష్, వీరేశ్, యాదగౌడ్, నారాయణ, నర్సింలు ,నరేష్, కృష్ణ, రవి, రామ్, రూక్మేష్, రమేష్‌తో పాటు 45 మంది యువకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హత్నూర మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్, నర్సాపూర్ కౌన్సిలర్లు గోడ రాజేందర్, బుచ్చేష్ యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్, నర్సాపూర్ టౌన్ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, హత్నూర మండల బీజేపీ నాయకులు ఎర్ర సతీష్ యాదవ్ కొలని రవి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నాయకులకు సన్మానం



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని దర్గపల్లి గ్రామ యాదవ సంఘం కుల పెద్దల సమక్షంలో సోమవారం యాదవ సంఘం మండల అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్, మండల యాదవ సంఘం మాజీ అధ్యక్షులు గుండెలి రాజయ్యలను సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మండల కుల బంధువులకు ఆపద సంపదలో చేదోడు వాదోడుగా ఉంటానని పేర్కొన్నారు. దర్గపల్లి గ్రామస్తులకు, యాదవ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీత బాలయ్య యాదవ్, మల్లేశం నర్సింలు, యాదయ్య, రాజు, మల్లయ్య, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయనిది



నవతెలంగాణ-రాయపోల్

బడుగు బలహీనవర్గాల నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందని, ఈ పథకాన్ని పేద ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు మాదాస్ వెంకట్ గౌడ్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్ పల్లి గ్రామంలో తుప్పత్తి మల్లయ్యకు రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు సహకారంతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు. నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం వారి అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రఘునందన్ రావు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్తింట్ల సత్యం, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మధు, మండల ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాటూరి లింగం, మండల కార్యవర్గ సభ్యులు కొత్తింట్ల నరసింహులు, బూత్ అధ్యక్షులు పొట్టేళ్ల స్వామి,చింత బాలయ్య, నాయకులు వంశీధర్ రెడ్డి, క్రాంతి కుమార్ రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని విమర్శించడమే ప్రతిపక్షాల పని

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-రాయపోల్

ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకున్నా మేమే చేశామని ప్రగల్భాలు పలుకుతూ పబ్బం గడుపుతున్నారు ప్రతిపక్ష నాయకులని బీఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం పెద్ద ఆరేపల్లి, లింగారెడ్డి పల్లి, కొత్తపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. లింగారెడ్డి పల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం వివిధ కులాలకు చెందిన కమ్యూనిటీ హాళ్ళకు భూమి పూజ చేశారు. అనంతరం కొత్తపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికే కేసీఆర్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ, రంగనాయక్ సాగర్ ప్రాజెక్టుల కాలువల ద్వారా రైతులకు వ్యవసాయ రంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రతి గల్లీలో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. కొందరు నాయకులు పనిగట్టుకుని మాట్లాడమే తప్ప వారి ద్వారా నియోజకవర్గంలో పైసా పని జరగలేదన్నారు. దమ్ముంటే ఎమ్మెల్యే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అంతకుముందు పెద్ద ఆరేపల్లి గ్రామ సర్పంచ్ కరుణాకర్ సొంత నిధులతో 12 మంది మహిళలకు రూ.60 వేల ఆర్థిక సహాయం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారన్నారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామంలో విద్యార్థులకు క్రీడ సామాగ్రిని, యూత్ సభ్యులకు క్రికెట్కిట్, వాలీబాల్ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పిటిసి యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ



రైతుబంధు సమితి మండల అధ్యక్షులు రేకుల నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, ఆయా గ్రామాల సర్పంచులు కర్ణాకర్, అమృత భాయ్, మన్నే రంగమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు వెంకట నరసింహారెడ్డి, వెంకటరామిరెడ్డి, మద్ద ప్రవీణ్, మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమద్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్ గౌడ్, ఉపసర్పంచ్ ఎక్కాల మల్లేశం, బిఆర్ఎస్ నాయకులు రాజిరెడ్డి,పాల రామ గౌడ్, రజనీకాంత్, ఆంజనేయులు,గణేష్, ఇప్ప దయాకర్, వెంకట్ గౌడ్, రామచంద్రం గౌడ్, మాజీ సర్పంచ్ లచ్చయ్య యాదగిరి, తిగుల్ల స్వామి, నందు, షాదుల్, రాజు, బాల్ నర్సు, మల్లేషం పాల్గొన్నారు

రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోతే ధర్నా చేస్తాం

చైర్మన్‌పై కౌన్సిల్ సభ్యుల మండిపాటు

నవతెలంగాణ- గజ్వేల్

ఇందిరా పార్క్ చౌరస్తా నుంచి కోట మైసమ్మ వరకు రహదారి విస్తరణ పనులు పది రోజుల్లో పూర్తి చేయకుంటే ప్రజల పక్షాన కోట మైసమ్మ వద్ద ధర్నా చేస్తామని కౌన్సిలర్లు ప్రకటించారు. సోమవారం స్థానిక ఆర్డిఓ విజయేందర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణ సుందరీకరణలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి కోసం కోట్ల నిధులు వెచ్చిస్తున్నారన్నారు. ఇందిరాపార్కు చౌరస్తా వద్ద జంక్షన్ అభివృద్ధి అక్కడి నుంచి కోట మైసమ్మ వరకు నాలుగు వరుసల రహదారి పనుల కోసం నిధులు మంజూరయ్యాయన్నారు. అంగడిపేట హనుమాన్ దేవాలయం వరకు పనులు చేసి అక్కడి నుంచి కోట మైసమ్మ దేవాలయం వరకు చేపడుతున్న రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఆరోపించారు. రోడ్డు వెడల్పులో భాగంగా నిరుపేదల ఇల్లు కూడా కూల్చి వేశారన్నారు. ఇల్లు కూల్చివేసిన చోట పనులు కొనసాగకపోవడంతో అటు నిరుపేదలు ఇటు ప్రయాణికులు ప్రతినిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారన్నారు. మరోవైపు సుందరీకరణలో భాగంగా ఇందిరా పార్క్ చౌరస్తా



అభివృద్ధిని చైర్మన్ పట్టించుకోవడం లేదన్నారు. ఆ చౌరస్తా సుందరీకరణ అభివృద్ధి పనులు ప్రారంభిస్తే ఆయనకున్న సొంత భవనాలు రోడ్డు నిర్మాణంలో పోతాయని భావనతోనే చైర్మన్ ఆ ఉసు ఎత్తడం లేదన్నారు. అభివృద్ధి కోసం నిరుపేదల సైతం ఇండ్లు కూలిపోయిన అభివృద్ధికి సహకరిస్తుంటే చైర్మన్ మాత్రం అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాడని ఆరోపించారు. ప్రజా సమస్యలపై తాము నిరంతరం పోరాటం చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు.

గజ్వేల్ మున్సిపల్‌పై సీఎం ప్రత్యేక దృష్టి

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ మరికంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం 3వ వార్డులో ఆయన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక దృష్టితో తన వార్డును అభివృద్ధి చేసుకుంటానన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడో వార్డు అభివృద్ధి శరవేయంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ టీఆర్ఎస్ పట్టణ



ఉపాధ్యక్షుడు కదుల్ల ఎల్లేశం, నాయకులు శ్రీరామ్ మల్లేశం, పెద్దల పోషయ్య, ప్రొద్దుటూరి శ్రీనివాస్, కుర్ర మహేందర్ రెడ్డి, గుజ్జేటి రాజు, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గుండు మల్లేశం నేత, బెదరమైన బిక్షపతి బోయిన కుమార్, మైనార్టీ అధ్యక్షులు షరీఫ్, లక్కర్ యాదగిరి, గుంద్ర నర్సయ్య, దాకని మల్లయ్య, నర్సి రవి, తిగుల్ల మహేందర్, దాకని దత్తయ్య, సోము రాజు, ఎల రమేష్, గుంద్ర నర్సింగరావు, లస్కర్ లక్ష్మి, రాజీ శ్రీలత, ఈదుల నరసవ్వ, సల్ల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 1న విత్తన కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో మార్చి 1వ తేదిన శనగలు, పొద్దుతిరుగుడు విత్తనాల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నామని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక మార్కెట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశం మేరకు జిల్లా మంత్రి హరీశ్‌రావు ప్రత్యేకమైన చొరవ తీసుకొని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తో మాట్లాడి ఈ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారన్నారు. బహిరంగ మార్కెట్లో పొద్దుతిరుగుడు విత్తనాలకు ధర తక్కువగా ఉండడం వల్ల రైతులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతో మంత్రి హరీశ్ రావు ప్రత్యేకమైన చొరవ తీసుకుని ఈ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చారన్నారు. వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ ఉత్పత్తులను తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలని విజ్ఞప్తి చేశారు.

నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ- సిద్దిపేట : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ ఐక్యకార్యాచరణ అద్వర్యంలో జిల్లా విద్యుత్ భవన్ ముందు నల్లబ్యాడ్జీలు దరించి మూడవరోజు విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు. పిఆర్సీని, ఇతర సమస్యలను పరిస్కరించకుండా, మేనేజ్‌మెంట్ కాలయాపన చేస్తుందని, మొండివైకరికి నిరసనగా రాబోయె రోజుల్లో పెద్ద ఎత్తున దశల వారీ ఆందోళనలు రాష్ట్ర కమిటీ సూచనలతో చేయనున్నట్లు జిల్లా కమిటీ చేర్మన్ ఏ. వీరభద్రయ్య,



కన్వీనర్ గంగాధర్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డీ, హుస్సేన్ , పాండరీ, బాలకిషన్ , చంద్రారెడ్డీ, శ్రీదర్ రెడ్డీ, స్వామిదాస్ , కతూబ్ ఉద్దిన్, లిమేష్, రామకిష్టయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కరాటే టోర్నమెంట్‌లో చిన్నారులకు మెడల్స్


నవతెలంగాణ-సిద్దిపేట

జపాన్ కరాటే అసోసియేషన్ షాటోకన్ నల్గొండ జిల్లా వారి ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఆదివారం జరిగిన కరాటే టోర్నమెంట్‌లో సిద్దిపేట చిన్నారులు మెడల్స్ సాధించారని సిద్దిపేట జోనల్ చీఫ్ భాగ్యరాజ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ చీఫ్ రాపోల్ సుదర్శన్ సమక్షంలో ఈ పోటీలు జరిగాయని, పోటీలలో రాష్ట్ర నల్లముల నుంచి దాదాపుగా 700 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. కుమిత్తే విభాగంలో కీర్తన, మాన్వి, కృషమహతి, మధుసూదన్, కె. లోకేష్ గోల్డ్ మెడల్స్, కాటస్ విభాగంలో శ్రీవల్లి, సాయిశ్రీకర్, శ్రీవర్ధిని, సంయక్త, రాహుల్, హర్షిత్ రెడ్డి, సాయి మహ్నవిత్, అర్జున్ రెడ్డి, వరుణ్ కుమార్, మధుసూదన్, హరికృష్ణ బాబు, కే.లోకేష్‌లు గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. అదేవిధంగా మాన్వి ధనుష్, హర్షవర్ధన్, హేమంతి, జయచంద్ర, కె. లోకేష్, పి. హర్షవర్ధన్, మధుసూదన్‌లు సిల్వర్ మెడల్స్, శ్రీవల్లీ, కృషమహతి,శ్రీ హర్ష, శ్రీచరణ్, గణేశ్వర్, జి. లోకేష్, నావిలన్, బి. లోకేష్, అనిల్, విగ్నేష్, హితీష్, కాపర్ మెడల్స్ సాధించినట్లు



తెలిపారు. మెడల్స్ సాధించిన చిన్నారులను సిద్దిపేటకు చెందిన ప్రముఖులు అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ తేజస్విన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 6
సంగారెడ్డి
మంగళవారం 28 ఫిబ్రవరి 2023



వాడీవేడిగా మున్సిపాలిటీలో బడ్జెట్ సమావేశం

నవతెలంగాణ -సదాశివపేట



సదాశివపేట బల్దియాకు చెందిన బడ్జెట్ సమావేశం సోమవారం వాడీవేడిగా సాగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. సదాశివపేట బల్దియాకు 2023- 24కుగాను బడ్జెట్‌ను అధికారికంగా మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టారు. 01-04-2023 నాటి అంచనా ప్రారంభ విలువ రూ.37.72 లక్షలు గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరం అంచనాల ఆదాయం రూ.1034.98 లక్షలు ఉండగా,31-03-2024 నాటికి రూ.38.88 లక్షలు ఉన్నదని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి బడ్జెట్ చదివి వినిపించారు. అనంతరం బడ్జెట్‌పై చర్చను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నంది అవార్డు గ్రహీత బాలును సన్మానించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్



పాట ద్వారా ప్రజలను చైతన్యం చేస్తున్న ఫోక్ సింగర్ బాలు కెను నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సోమవారం ప్రత్యేకంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నంది అవార్డు పొందినందుకు ప్రత్యేకంగా అభినం దనలు తెలిపారు. ఇలాంటి సింగర్లను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రీట్ చిల్డ్రన్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజేష్, పోతుల గూడా టిఆర్ఎస్ యువ నాయకులు ఎన్కోటి మోహన్, క్రాంతి సేన సభ్యులు, ప్రేమ్ కుమార్ ఆగస్టిని తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి సౌకర్యం కోసం చర్యలు

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆదేశాల మేరకు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఓఆర్ఆర్ వెలుపల ఉన్న అంబేద్కర్ కాలనీ, మైత్రీలేక్ వ్యూ కాలనీలకు తాగునీరు సదు పాయం కల్పించడానికి ఆర్‌డబ్ల్యూస్ డీఈ శ్రీనివాసరావుతో కలసి ఆయా కాలనీల్లో మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి పర్యటించారు. వారితోపాటు ఆయా కాలనీల వాసులు, మహిళలు పాల్గొన్నారు.



మాదారంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మాదారం గ్రామంలో టీఆర్ఆర్ మెడికల్ కాలేజ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ రాజ్ కుమార్ బృందం సిబ్బంది వైద్య శిబిరానికి హాజరైన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



పేదింటి పెళ్లికి ప్రకాశం చారి సాయం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని ఉట్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన బ్యాగరి యాదమ్మ, బిక్షపతిల కూతురు స్వాతి వివాహానికి గడ్డపోతారం గ్రామపంచాయతీ సర్పంచ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పులిగిల్ల ప్రకాశం చారి పుస్తె మెట్టలను సాయంగా సోమవారం అందిం చారు. ఈ సందర్భంగా పులిగిల్ల ఫౌండేషన్ అధినేత గడ్డపోతారం సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారి మాట్లాడుతూ సామాజిక సేవ కార్యక్రమాలకు నేటి రోజుల్లో సమిష్టిగా స్పందించాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.

సభ విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-సదాశివపేట

ఆదివారం సంగారెడ్డి పట్టణంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ మరియు కురుమ సంఘం భవన నిర్మాణం కార్యక్రమానికి భూమి పూజ చేసిన విషయం విధితమే. కాగా ఈ సమావేశాలను జయప్రదం చేసిన జిల్లాలోని కురుమ సంఘం నాయకులు మరియు కుల బాంధవులకు జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రారంభమైన దర్గా జాతర

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని డప్పుర్‌లో 183 ఉరేష్ షరీఫ్ హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సోమవారం ప్రారంభం అయ్యాయి. సమీప ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దర్శించుకున్నారు. సోమవారం రాత్రి డప్పుర్ నుంచి దర్గా వరకు కురేసి సందల్ సమర్పించారు. వైభవంగా కవాలి జరుగుతున్నది. దర్గా వద్ద నేడు పెద్ద సంఖ్యలో కుస్తీ పోటీలు జరగనున్నాయి. ఆధార్ కార్డు సమర్పించి ఈ కుస్తీ పోటీలో పాల్గొనవచ్చు అని నిర్వాహకులు తెలిపారు.

ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించిన ఎంఈఓ



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో జరుగుతున్న పదో తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను ఎంఈఓ భీమ్‌సింగ్ సోమవారం పరిశీలించారు. చాలా రోజుల నుండి హాజరు కాని విద్యార్థి లావణ్య పాఠశాలకు వచ్చేటట్టు కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 100శాతం ఫలితాలు సాధించడానికి అభ్యాస దీపిక మెటీరియల్స్ పుస్తకాలను ఉన్నత పాఠశాలలకు కే.జీ.బీ.వీ కొండాపూర్‌కు అందజేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థులు సాధించే మార్కులను విశ్లేషణ చేసి 100శాతం ఫలితాలు సాధించే విధంగా ప్రిపేర్ చేయాలని అన్నారు. నాయక్ ప్రధానోపాధ్యాయులు పండరి నాయక్, మల్లికార్జున్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అసెంబ్లీ ఎన్నికల్లో రజకులకు ఐదు సీట్లు కేటాయించాలి

నవతెలంగాణ-జిన్నారం



తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల్లో రజకులకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావుకు ప్రతిపాదనలు పంపినట్టు సంగారెడ్డి జిల్లా రజక సంఘం నాయకులు జి.గణేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అట్టడుగు వర్గాల వారికి సముచిత స్థానం కల్పించడం ముఖ్య మంత్రి కేసీఆర్ కే సాధ్యమన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్ఎం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మెదక్ రీజియన్, రీజినల్ మేనేజర్ నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రీజినల్ మేనేజర్ ఎస్ సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున సంగారెడ్డి మెదక్ సిద్దిపేట్ జిల్లాలోని ప్రయాణికులు వారి యొక్క సూచనలు సలహాలను 8500376267 నెంబర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయాలని సూచించారు.

ఎమ్మెల్సీగా చెన్నకేశవరెడ్డిని గెలిపించాలి





నవతెలంగాణ -సదాశివపేట, గుమ్మడిదల

మార్చ్ 13న జరిగే మహబూబ్‌నగర్, హైదరాబాద్, రంగారెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి చెన్నకేశవరెడ్డిని గెలించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. సదాశివపేటలోని గవర్నమెంట్ హై స్కూల్, పలు పాఠశాలలను సందర్శించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కమలాకర్ రావు మాటాడుతూ.. ప్రస్తుతం ఉపాధ్యాయులు పొందుతున్న ఎన్నో సౌకర్యాలు, సదుపాయాలను పీఆర్టీయూ సంఘం సాధించినవే అన్నారు. ఇకముందు కూడా ఉపాధ్యాయులకు సంభందించిన ఏ సమస్యలనైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ఒప్పించి, వాటిని సాధిస్తామని.. మన సమస్యలను శాసన మండలిలో వినిపించడానికి అన్ని విధాలా సమర్థుడైన గుర్రం.చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటతో గెలిపించాలన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్, ప్రధానోపాధ్యాయుల సంఘం కోశాధికారి తుకారాం, నిజామాబాద్ ప్రదాన కార్యదర్శి శ్రీనివాస గౌడ్, సదాశివపేట మండల అధ్యక్ష,కార్యదర్శిలు శ్రవణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, వివిధ మండలాల అధ్యక్ష, కార్య దర్శులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు సదాశివపేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు శ్రవన్‌కుమార్, ప్రవీణ్ కుమార్‌లు పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరేల్లి. కమలాకర్ రావు, జిల్లా ప్రధాన కార్యర్శి మదన్‌గోపాల్‌లను ఘనంగా సన్మానించారు.

గుమ్మడిదల మండలంలోని కానుకుంట ప్రభుత్వ పాంశాల ప్రధానోపాధ్యాయులు నీరజ పీఆర్టీయూ టీఎస్ సంఘం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ రవీందర్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఖియఫత్ అలి, రాష్ట్ర బాధ్యులు రామచంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఝాన్సీ లక్ష్మీబాయి, ఈశ్వర్, నాగభూషణ రావు, రాజు, స్వామి, జిల్లా బాధ్యులు ప్రభాకర్ రావు, మండల బాధ్యులు ప్రదీప్‌కుమార్, మురళి, ప్రసాద శర్మ పద్మావతి, జనార్ధన్ రెడ్డి, రామరాజు, చంద్రకళ, సబిత, ఉపాధ్యాయ బృందం అధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

అడవి పంది దాడిలో గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఝరాసంగం



అడవి పంది దాడిలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చీలేమామిడి గ్రామానికి చెందిన సంఘన్న (38) గత శుక్రవారం గ్రామం నుండి రాత్రి 11:30 గంటల సమయంలో పెద్దాపూర్ గ్రామానికి బైక్ పై వెళుతున్నాడు. ఈ క్రమంలో గ్రామ శివారులోని సాయి బాబా మందిరం వద్ద అడవి పంది మార్గమధ్యంలో వచ్చి బైకుకు బలంగా ఢీకొంది. దీంతో ఆయన తలకు, ముఖానికి బలమైన రక్తస్రావం కావడంతో తన వెనకాలనే ఉన్న కొడుకు రమేష్ (ఫిర్యాదుదారి బావ కొడుకు) జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స నిమిత్తం తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని అమీర్పేట్ లో గల వెల్నెస్ హాస్పిటల్ లో చేర్పించారు. మూడు రోజులుగా చికిత్స పొందుతూ... సోమవారం హాస్పిటల్లో మరణించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేందర్రెడ్డి పేర్కొన్నారు.

పేదల ఆరోగ్యం కోసమే కంటి పరీక్షలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసమే గ్రామాల్లో కంటి పరీక్షలు ప్రారంభించినట్టు న్యాల్కల్ మండల ఎంపీపీ అంజమ్మ, గంగ్వార్ గ్రామ సర్పంచ్ జయ శ్రీ నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం గంగ్వార్ గ్రామంలో కంటి పరీక్షల కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ కంటి పరీక్షలతో పాటు అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు అందజేస్తున్నారన్నారు. అదేవిధంగా కంటి పరీక్షల కేంద్రాన్ని ఎంపీడీఓ వెంకట్ రెడ్డి పరిశీలించి.. పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. రోజుకు ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ శ్రీదేవి, ఇంచార్జ్ పంచాయతీ కార్య దర్శి నాగభూషణం, గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడి ఆశ వర్కర్లు గ్రామస్తులు ఉన్నారు.

లకుడారం పెద్దచెరువును కాపాడాలి

- కెఎస్ఆర్ అక్రమ మైన్స్‌ను వెంటనే నిలుపుదల చేయాలి
- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

లగ్దారం పెద్దచెరువును కాపాడాలని.. కె.ఎస్.ఆర్.అక్రమ మైన్స్‌ను వెంటనే నిలుపుదల చేయాలిని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మైనింగ్ ఏడి ఆఫీస్ ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించి.. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగాగొల్లపల్లి జయ రాజు మాట్లాడుతూ.. పటాన్చెరు మండలం లక్డారం గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 744లో సుమారు 450 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్దచెరువును కాపాడాలని, అక్రమ మైనింగ్‌ను వెంటనే ఆపాలని ప్రభుత్వంని డిమాండ్ చేశారు. కెఎస్ఆర్ అక్రమ మైన్స్‌ను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. గ్రామంలో ఇష్టానుసారంగా అక్రమంగా క్వారీలు ఏర్పాటు చేయడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే అక్రమంగా వెలిసిన క్రషర్లను ,క్వారీలను నిలుపుదల చేయాలన్నారు. పెద్ద చెరువులో ఉన్న మైనింగ్ క్వారీని, చెరువు కింద అక్రమంగా వెలిసిన క్వారీ తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. చెరువులను కాపాడాలని కోరారు. క్వారీ పనులను వెంటనే ఆపాలని మైనింగ్ అధికారి సైదులు ఆదేశించడంతో ధర్నాను విరమించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ ఈఈ, పిసిబి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహారెడ్డి, గ్రామ రైతులు బుచ్చిరెడ్డి, పెంటా రెడ్డి, రవీందర్ గౌడ్, రవి, వీరేశం ఇతరులు పాల్గొన్నారు.

నాడు కరువు మండలాలు
కొండపోచమ్మ, మల్లన్న సాగర్ నీటితో నేడు సస్యశ్యామలం





నవతెలంగాణ-నిజాంపేట



ఒకనాడు నిజాంపేట, రామాయంపేట కరువు మండలాలు. గుక్కెడి నీటి కోసం అల్లాడు తుండేటివి. ఎటు చూసినా బీడు భూములే దర్శనమిచ్చేవి. త్రాగడానికి నీళ్ల లేక వ్యవసాయం చేయలేక వలసలు వెళ్లే పరిస్థితి ఉండేది. నిజాంపేట, రామయంపేట మండలాలలో 600 ఫీట్ల వరకు వ్యవసాయ బోర్లు ఎన్ని వేసినా నీరు వచ్చేది కాదని ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మెదక్ జిల్లా నిజాంపేట మండల వాసులు చెబుతుండేవారు. నిజాంపేట, రామాయంపేట మండలాల రైతుల ప్రజల గోసలు చూడలేక మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి చలించిపోయారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసుకున్న మండలాల ప్రజల సౌకర్యార్థం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి భావించారు. కాళేశ్వరం నీటిని రెండు మండలాలకు వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయడం, ముఖ్యమంత్రిని ఒప్పించడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించారన్నది నిజం. మంత్రి హరీశ్‌రావులను ఒప్పించి, మెప్పించి నీటిని తెప్పించడం జరిగిందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఎన్నో సభలలో సమావేశాలలో స్పష్టం చేశారు. ఈ కొండ పోచమ్మ , మల్లన్న సాగర్, నీటితో రామాయంపేట, నిజాంపేట మండలాల చెరువులను నింపడంతో కరువును తరిమి, రెండు మండలాలు సస్యశ్యామలంగా మారతాయనడంలో సందేహం లేదంటూ మండలాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చేసిన సేవలకు రెండు మండలాల ప్రజలు ఎల్లకాలం రుణపడి ఉంటారని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

నవతెలంగాణ-జహీరాబాద్



చంద్రశేఖర్ ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రాజేశ్ అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ 92వ వర్ధంతి సందర్భంగా సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమయోధుడు అతి చిన్న వయసులోనే బ్రిటిష్ వారిని గడగడలాడించిన మహనీయుడు చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. పార్లమెంట్‌లో ఆజాద్ బాంబు వేసినప్పుడు అరెస్టు జరగ్గా.. మెజిస్ట్రేషన్లో అడిగిన ప్రశ్నలకు ఆయన చెప్పిన సమాధానం యువతకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. 'నా పేరు ఆజాద్.. నాన్న పేరు స్వతంత్రం.. ఊరు ఒక జైలు అని ఆయన చెప్పిన మాటలు నాడు అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాయన్నారు. బ్రిటిష్ వారు అరెస్టు చేస్తే.. తనకు తానుగా పిస్తల్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. కేంద్రం అనుసరిస్తున్న విద్యా, ఉపాధి వ్యతిరేక విధానాలపై ఆజాద్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. మాజీ ఎస్ఎఫ్ఐ ప్రెసిడెంట్ శ్రీను, ప్రతాప్ ,విశ్వనాథ్ , విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో ఘనంగా సైన్స్‌డే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో నేషనల్ సైన్స్ డే, స్టూడెంట్ ఎల్ఈడి కాన్ఫరెన్స్-2 సోమవారం ఘనంగా నిర్వహించారు. ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని సోమవారం పాఠశాలలో సరస్వతీదేవి చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన గావించి, పటాన్ని పూలమాలలతో అలంకరించి సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణా రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డిలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రం సరిగ్గా ఉపయోగించుకుంటే పురోగతి, అవుతుందన్నారు. ప్రైమరీ 2వ తరగతి నుండి 4వ తరగతి వరకు మరియు 28వ తేదీ మంగళవారం నాడు 5వ తరగతి నుండి 8 వ తరగతి వరకు రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఇందులో విద్యార్థులు ఎస్ ఎల్ సి-2 లో నేర్చుకున్న తమ తమ విషయాలకు సంబంధించిన జ్ఞానాన్ని ప్రయోగాల ద్వారా ప్రదర్శించి అందరినీ ఆకటుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు రథసారథులై చక్కగా కొనసాగించారు. ఇందులో ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

రాళ్లకత్వలో గడపగడపకి కాంగ్రెస్

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని రాళ్లకత్వ గ్రామంలో గడపగడప కి కాంగ్రెస్ కార్యక్రమాన్ని సోమవారం జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలోనే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల నియామకంలో భాగంగా రాళ్లకత్వా గ్రామ పార్టీ అధ్యక్షులుగా పొట్ట సుధాకర్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాయిని శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా నీరుడు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శిగా అది బాలరాజు, కోశాధికారిగా రొయ్యపలి రమేష్, కార్యదరులుగా చింత కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా బబ్బుర్ నర్సిములు, వనం వెంకటేష్,నర్సింగ్, జాగీర్, సత్యనారయణ, రాయిని కృష్ణ,మహేష్, రోయ్యపలి శంకర్, రాయిని పుల్లేష్, లక్ష్మీపతి, ఒగ్గు కుమార్ వడ్ల దర్మచారి, నిరుడు శ్రీశైలం సభ్యులుగా నియమితులయ్యారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా రాయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఆది సతీష్, ప్రధాన కార్యదర్శిగా జింక శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీగా జింక అనిల్, కోశాధికారిగా పొట్ట శ్రీధర్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్, సోలక్ పల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ పంతులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాజు గౌడ్, లక్ష్మణ్, నల్తూర్ ఉప సర్పంచ్ రమేష్, నాగరాజు, వీరంగారి నర్సింగరావు, అది మల్లేష్, పర్వతాలు, పలువు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రీతీ మరణం పట్ల సీఎం స్పందించిన తీరు బాధాకరం

నవతెలంగాణ-మునిపల్లి



వైద్య విద్యార్థి ప్రీతి మరణం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించిన తీరు చాలా బాధాకరంగా ఉన్నదని రాష్ట్ర సంక్షేమం కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్ ఆవేదన వ్యక్తం చేసారు. ఒక బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థి మరణిస్తే 10 లక్షల నష్టపరిహారం చెల్లిస్తే న్యాయం జరుగు తుందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో భారాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనాభా దామాషా ప్రకారం నిధులను కేటాయించకుండా విద్య వైద్య రంగాన్ని తొక్కి పెట్టిందని విమర్శించారు. తన పార్టీకి చెందిన వ్యక్తుల యూ నివర్సిటీలకు వత్తాసు పలుకుతూ పేద విద్యార్థుల ఆశలను ఆశయాలను తుంగలో తొక్కే విధంగా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. బడుగు బలహీన వర్గాలను క్రమేణా విద్యకు దూరం చేసే విధంగా ప్రభుత్వం కుట్రలు చేస్తోందని వెంకటేశం గౌడ్ అన్నారు. వైద్య విద్యార్థి మరణానికి బాధ్యులపై చర్యలు తీసుకోకుండా నష్ట పరిహారం తో సరి పెడతారా అని ఆయన దుయ్యబట్టారు. వైద్య విద్యార్థి ప్రీతీ ఆత్మహత్య ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని వెంకటేశం గౌడ్ డిమాండ్ చేశారు.

ఏండ్లు గడిచినా గోపులాపూర్ రోడ్డు విస్తరణకు అడ్డంకులేనా?

రాష్ట్ర ఫిషర్మెన్ కాంగ్రెస్ సెక్రెటరీ గౌటి బాబేష్

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్





'గోపులాపూర్ అభివృద్ధి అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. ఏండ్లు గడిచినా గ్రామంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టకపోవడంతో గ్రామం వెనుకబడి పోతోంది' అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి బాబేష్ అన్నారు. సోమవారం నారాయణరావు పేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీపీ సొంత గ్రామంలో రోడ్డు విస్తరణ పనులు జరగకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీంతో బస్సు రాకపోకలకు, నారాయణరావుపేట నుంచి మాటేండ్ల గోపులపూర్, జక్కపూర్, సిరిసిల్ల, వేములవాడ వెళ్లే ప్రజలకు ఇబ్బంది కలుగుతోందన్నారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు స్పందిం చి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మతోన్మాదం నుంచి బండి బయటికి రావాలి

ఎంపీ బండి సంజయ్ కు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హితవు

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రజలను, యువతను రెచ్చగొట్టే ప్రసంగాలతో ఎన్నికల్లో బీజేపీ నేతలు అధికారం కోసం పాకులాడుతున్నారని, మతోన్మాదంలోంచి ఎంపీ బండి సంజయ్ కూమార్ బయటికి రావాలని మానకోండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హితవు పలికారు. సోమవారం మండల పరిధిలోని తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్, బేగంపేట గ్రామాల్లో ఎమ్మెల్యే రసమయి రూ.6 కోట్ల అభివృద్ది పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. దేశంలో బీఆర్ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు రాజకీయ కుట్ర పన్నుతున్నారని తెలిపారు రాష్ట్ర ప్రజలు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ రాజయ్య, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు అనిత, నర్సింగరావు, తిరుపతి రెడ్డి,సంజీవ రెడ్డి, మొండయ్య, శ్రీనివాస్, లింగారెడ్డి, తిరుపతి, లక్ష్మి, పద్మ, ప్రవంతి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

